సాక్షి 24|7

విశారాబాద్

శనివారం 19-8-2017

ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలి

- నిరుద్యోగులను దగా చేస్తున్న ప్రభుత్వం
- స్థానిక వనరులు స్థానికులకే దక్కాలి
- తాండూరులో కందిబోర్డు ఏర్పాటు చేయాలి
- నేరెళ్ల ఘటనలో ఇసుక అక్రమార్కుల అరెస్టులేవి?
- జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోదండరాం

వివరాలు 2లో ▶



సెమినార్‌లో మాట్లాడుతున్న కోదండరాం

అక్రమార్కులపై కొరడా

ఎక్మాయి మైనింగ్ గనుల్లో తనిఖీలు


- బెంబేలెత్తించిన సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్
- భారీ యంత్రాలు, వాహనాలు సీజ్
- రంగంలోకి ప్రత్యేక పోలీసు బలగాలు
- రెవెన్యూ సిబ్బందిపై 'ఝా' కన్నెర్ర
- పారిపోయిన గనుల యజమానులు, కూలీలు



కూలీలను ఫొటో తీస్తున్న సబ్‌కలెక్టర్

బషీరాబాద్(తాండూరు): అక్రమార్కుల పాలిట సింహ స్వప్నంగా మారిన తాండూరు సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మరో మారు దోపిడీ దారులపై జూలు విదిల్చారు. శుక్రవారం బషీరాబాద్ మండలంలోని ఎక్మాయి నాపరాతి 'ఘనుల'పై కొరడ ఝులిపించారు. గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 147లో గల 240 ఎకరాల్లో అక్రమంగా తవ్వుతున్న నాపరాతి గనుల్లో మూడు గంటల పాటు విస్తృత దాడులు నిర్వహించి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు

మిగతా 2వ పేజీలో ▶



ఓగీపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నాపరాతి తవ్వకాలు

అధికారుల అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని పలువురు అక్రమ మైనింగ్‌కు పాల్పడూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజాప్రతినిధుల అండదండలు, అధికారుల ఆశీస్సులు ఉండడంతో వీరు రాత్రీ పగలు తేడా లేకుండా నాపరాతి నిక్షేపాలను కొల్లగొడుతున్నారు. బండల అక్రమ రవాణాను నిరోధించేందుకు గౌతాపూర్ (సరిహద్దు) వద్ద అధికారులు ఏర్పాటు చేసిన గనుల శాఖ చెక్‌పోస్టు 'దిష్టి బొమ్మ'లా తయారైంది. ఆకస్మిక తనిఖీలు చేయాల్సిన జిల్లా మైన్స్ విజిలెన్స్ విభాగం అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండడంతో అక్రమార్కులకు వరంగా మారింది. ఫలితంగా ప్రభుత్వానికి ఏటా లక్షల్లో ఆదాయానికి గండి పడుతోంది.

మైనింగ్ మాఫియా

- 700 ఎకరాల్లో అక్రమ మైనింగ్..
- అసైన్డ్ భూముల్లో అక్రమార్కుల దందా
- 'దిష్టి బొమ్మ'గా గనుల శాఖ చెక్‌పోస్టు
- అక్రమ రవాణా పట్టని అధికారులు
- ఆదాయానికి గండి

సరిహద్దులో యథేచ్ఛగా తవ్వకాలు

తాండూరు: నియోజకవర్గంలోని బషీరాబాద్, తాండూరు మండలాల్లో సుమారు 3,458 ఎకరాల్లో నాపరాతి నిక్షేపాలున్నాయి. అందులో 700 ఎకరాల్లో అక్రమంగా మైనింగ్ కొనసాగుతోందని అంచనా. తాండూరు మండలం ఓగీపూర్, కరన్‌కోట్ మల్కాపూర్ గ్రామాల్లో సర్వే నంబర్లు 129, 15, 18, 65, 56, 55, 132 నాపరాతి గనులు విస్తరించి ఉన్నాయి. బషీరాబాద్ మండలంలో నవల్గా, క్యాద్గిరా, కొర్విచెడ్, ఎక్మాయి, జీవన్గి గ్రామాల్లోని ప్రభుత్వ భూముల్లో సుమారు 7 ఎకరాల వరకు నాపరాతి గనులున్నాయి. ప్రభుత్వ, పట్టా భూముల్లో వందల ఎకరాల్లో నాపరాతి గనులను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. తాండూరు మండలంలో కొన్ని

మిగతా 2వ పేజీలో ▶



"తాండూరు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమ నాపరాతి తవ్వకాలను అరికట్టాల్సిన బాధ్యత తహసీల్దార్లదే. మా పరిధిలో ఎక్కడైనా అనుమతి లేకుండా నాపరాతి గని తవ్వకాలు జరిగితే చర్యలు తీసుకుంటాం. తమ శాఖలో అవినీతి జరుగుతోందని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదు.

బాధ్యత తహసీల్దార్లదే..

– శ్యామ్యూల్ జాకబ్, గనులశాఖ ఏడీ, తాండూరు

ప్రధాన ఎజెండా.. నిధులే!

నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

- స్థానిక సంస్థల నిధులకు సర్కారు ఎసరుపై సభ్యుల అసంతృప్తి
- ట్రాన్స్‌ఫర్ డ్యూటీ, సీనరేజీపై పట్టుబట్టే అవకాశం

సాక్షి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

జిల్లా పరిషత్ సమావేశానికి నిధుల సెగ తాకనుంది. స్థానిక సంస్థలకు చట్టబద్ధంగా రావాల్సిన నిధులు మళ్లించుకుంటున్న ప్రభుత్వ వైఖరిపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగే అవకాశముంది. బదలాయింపు సుంకం (ట్రాన్స్‌ఫర్ డ్యూటీ), సీనరేజీ సెస్సును గ్రామ, మండల, జిల్లా పరిషత్‌లకు ఇవ్వకుండా ప్రభుత్వమే బదలాయించుకుంటోంది. దీంతో స్థానిక సంస్థలకు ఆర్థిక వనరుల్లేక గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు

మిగతా 2వ పేజీలో ▶

ప్రధాన ఎజెండా.. నిధులే!

▶ మొదటి పేజీ తరువాయి

విఘాతం కలుగుతోంది. ఈ నేపథ్యంలో శనివారం జెడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశంలో ఈ వ్యవహారంపై ప్రశ్నించేందుకు ప్రధాన ప్రతిపక్షం సిద్ధమవుతోంది. అధికార పార్టీ సభ్యులు కూడా ఈ అంశంపై ప్రస్తావించాలని నిర్ణయించినప్పటికీ, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ఈ అంశంపై వ్యూహాత్మకంగా మెలగాలని భావిస్తున్నారు. బీఆర్‌జీఎఫ్ రద్దు, టీడీ, సీనరేజీ నిధుల మళ్లింపుతో జిల్లా పరిషత్ ఖజానా ఖాళీ అయ్యింది. సుమారు రూ.9 కోట్ల మేర లోటుతో కార్యకలాపాలు సాగిస్తోంది. ఇదే పరిస్థితి మండల పరిషత్‌ల లోనూ ఎదురవుతోంది. సాధారణ నిధుల కటకటతో కొత్త పనులు చేపట్టే పరిస్థితి లేకుండా పోయింది. టీడీ, సీనరేజీ నిధుల వ్యవహారంపై ఇప్పటికే మండల సమావేశాల్లో తీవ్ర గందరగోళం జరుగుతోంది. ఈ పరిస్థితిని అధిగమించే దిశగా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టకపోవడంతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ క్రమంలో తాజాగా జరిగే సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు ప్రభుత్వాన్ని నిలదీయనున్నారు. జెడ్పీటీసీల్లో నెలకొన్న అసంతృప్తిని చల్లార్చేందుకు గతేడాది ప్రతి మండలానికి రూ.10 లక్షల చొప్పున సీసీ రోడ్లు చేపట్టడానికి నిధులు కేటాయిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించినా.. నయాపైసా విడుదల కాకపోవడం సభ్యులకు మింగుడు పడడం లేదు. ఈ అంశాలేగాకుండా గొర్రెల పంపిణీ, మిషన్ భగీరథ, వర్షాభావ పరిస్థితులు, హరితహారం, ఇన్‌పుట్ సబ్సిడీ అంశాలను సమావేశంలో ప్రధానంగా లేవనెత్తే అవకాశముంది.

అక్రమార్కులపై కొరడా



గనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

▶ మొదటి పేజీ తరువాయి

పరిగెత్తించారు. భారీ ఎత్తున రాసులు పోసిన రాళ్లకుప్పలు ఎక్కుతూ, దిగుతూ గనుల్లో కలియ తిరిగారు. ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నాపరాతిని కోస్తున్న 27 కోత యంత్రాలను, ఓ భారీ ప్రొక్లెయినర్, మూడు బైక్‌లను అక్కడిక్కడే సీజ్ చేశారు. సీజ్ చేసిన యంత్రాలను, వాహనాలను తన సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసుకున్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ తన రెవెన్యూ బృందంతో కలిసి నాపరాతి గనుల్లో కలియదిరిగారు. అయితే సబ్‌కలెక్టర్‌ను చూసిన నాపరాతిని వెలికి తీస్తున్న కూలీలు, అక్రమార్కులు పరుగులు తీశారు. ఈ సమయంలో ఎస్పీ అన్నపూర్ణతో సబ్‌కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడి బలగాలు కావాలని కోరగా.. అరగంట వ్యవధిలో ఎక్మాయికి ప్రత్యేక పోలీసు బలగాలు వచ్చాయి. వారితో పాటు బషీరాబాద్, యాలాల పోలీసులు, బషీరాబాద్ తహసీల్దార్ వెంకటయ్య ఆధ్వర్యంలోని రెవెన్యూ బృందంతో కలిసి గనుల్లో ఎవరెవరికి అనుమతులు ఉన్నాయి? ఎవరు అక్రమార్కులో నిగ్గు తేల్చే పనిలో పడ్డారు. అక్కడ సీజ్ చేసిన వాహనాలన్నీ తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఇదిలా ఉండగా వెంకటేశ్వర గని సొసైటీకి ప్రభుత్వం 4 ఎకరాల్లో అనుమతులు ఇచ్చిందని ఆ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య సబ్‌కలెక్టర్‌కు వివరించే ప్రయత్నం చేశారు. అయితే దానికి సంబంధించిన దస్త్రాలు చూపించాలని కోరారు. కాగా.. గనుల్లో ఇంత పెద్దఎత్తున అక్రమాలు జరుగుతుంటే తెలిసి కూడా తనకు ఎందుకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని వీఆర్‌ఏపై కన్నెర్ర చేశారు. వీఆర్‌ఓలతో సమావేశం నిర్వహించాలని తహసీల్దార్ వెంకటయ్యను ఆదేశించారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారు ఎవరున్నా.. వదిలేది లేదని హెచ్చరించారు. దాడుల అనంతరం విచారణ పూర్తి నివేదికను అందించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ దాడుల్లో బషీరాబాద్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సహదేవ్, సర్వేయర్ శ్రీహరి, వీఆర్‌ఓ రఘువేందర్, వీఆర్‌ఏలు, పోలీసులు పాల్గొన్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలి

ప్రొఫెసర్ కోదండరాం



జయశంకర్ జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలతో కోదండరాం

తాండూరు టౌన్: రోజుకో ప్రకటన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ నోటిఫికేషన్ల క్యాలెండర్‌ను విడుదల చేయాలని జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీవీవీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశా రు. శుక్రవారం ఆయన తాండూరులోని ఎంపీటీ ఫంక్షన్ హాల్‌లో టీవీవీ ఆధ్వర్యంలో జరిగిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. టెట్, డీఎస్సీలపై ప్రకటనల మీద ప్రకటనలు చేసి నిరుద్యోగులను ప్రభుత్వం గందరగోళానికి గురిచేస్తోందని తెలి పారు. నోటిఫికేషన్లకు సంబంధించిన తేదీలను, పరీక్షలు, ఫలితాల తేదీలను ఓ క్యాలెండర్ రూపంలో ప్రభుత్వం ప్రకటించినట్లైతే నిరుద్యోగులు దానికి అనుగుణంగా సిద్ధమవుతారన్నారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించని పక్షంలో దసరా పండగ తర్వాత జేఏసీ ఆధ్వర్యంలో ఉ ద్యోగాల భర్తీకి పెద్ద ఎత్తున ఆందోళన తలపెట్టనున్నట్లు ప్రకటించారు. ప్రజల అభివృద్ధిని పక్కకు పెట్టిన ప్రజాప్రతినిధులు భూ లిటిగేషన్లలో తలదూర్చుతూ రూ. కో ట్లు కమీషన్లు నొక్కుతున్నారని ఆరోపించారు.

భారీ మూల్యం తప్పదు

నేరెళ్ల ప్రాంతంలో ఇసుక అక్రమార్కులను వదిలిపెట్టి ప్రశ్నించిన పాపానికి అమాయకులను అరెస్టులు చేసి చిత్రహింసలకు గురి చేసిన ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తాండూరు ప్రాంతంలో కంది బోర్డు ఏర్పాటుపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.

స్థానికులకే ఉద్యోగాలివ్వాలి..

ఈ ప్రాంతంలో ఉన్న ఐదు సిమెంటు కర్మాగారాల్లో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ప్రభుత్వం జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి–పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా నారాయణపేట్, కొడంగల్, వికారాబాద్ ప్రాంతం వరకు సాగునీరు అందేలా చూడాలన్నారు.

విద్యార్థులకు బహుమతులు

జయశంకర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీల్లో విజేతలకు కోదండరాం బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌రావు టీవీవీ నాయకులు విజయ్‌కుమార్, రవీందర్ గౌడ్, సోమశేఖర్, చంద్రశేఖర్, రవిశంకర్, లక్ష్మి, రామకృష్ణ, హుస్సేన్, బస్వరాజ్, తారకాచారి, వెంకటేశ్‌చారి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

వికారాబాద్ అర్బన్: రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తోందని జేఏసీ చైర్మన్ కోదండరాం ఆరోపించారు. ప్రజలు సభలు, సమావేశాలు నిర్వహించుకొని వారి అభిప్రాయాలను తెలిపే హక్కును రాజ్యాంగంలోని 19వ ఆర్టికల్ స్పష్టంగా చెబుతోందని, కానీ.. నేడు సభలు, సమావేశాలు నిర్వ హించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాటాడారు. ప్రభుత్వాలు.. ప్రజాభిప్రాయాలను వింటేనే పాలనలో లోపాలు తెలుస్తాయనే విషయాన్ని గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు మాట్లాడే అవకాశం ఇస్తేనే విధానపరమైన విషయాల్లో భాగస్వామ్యం లభిస్తుందన్నారు. నేరెళ్ల ఘటనపై మాట్లాడేందుకు పార్లమెంట్ మాజీ స్పీకర్ మీరాకుమార్ వంటి నాయకురాలు వచ్చినా చర్చించే అవకాశాన్ని ఈ ప్రభుత్వం కల్పించకపోవడం నిరంకుశానికి నిదర్శనమన్నారు. నిజామాబాద్ సభకు పోలీసుల అనుమతి ఉన్నా.. తమ యాత్రను టీఆర్‌ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారని చెప్పారు. జేఏసీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు టీఆర్‌ఎస్ నాయకులను మాత్రం వదిలేశారని విమర్శించారు. సమావేశంలో టీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు గురజాల రవీందర్, జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు చిగుళ్లపల్లి రమేష్ కుమార్, జేఏసీ కన్వీనర్ రాంచందర్, రాష్ట్ర నాయకులు సోమన్న, బసవరాజ్, శివప్రసాద్, లాలయ్య పాల్గొన్నారు.

మైనింగ్ మాఫియా..

▶ మొదటి పేజీ తరువాయి



గనిలో అక్రమంగా నాపరాతి తవ్వకాలు

సర్వేనంబర్లలో లీజు గడువు ముగిసినా, నిర్దేశించిన పరిధి దాటి నిబంధనలకు విరుద్ధంగా నాపరాతి తవ్వకాలు జరుగుతున్నాయి.

లీజు గడువు ముగిసిన తరువాత నాపరాతి తవ్వకాలు జరుగకుండా చర్యలు తీసుకోవాల్సిన ఆయా శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. లీజు అనుమతి పొందిన స్థలంలో కాకుండా పరిధి దాటి తవ్వకాలు జరుపుతున్నా అధికారులకు పట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

హద్దుల వివాదం..

ప్రభుత్వం భూమి ఎంత మేరకు ఉంది? లీజు పరిధిలోనే తవ్వకాలు జరుగుతున్నాయా? ఆక్రమణలు జరిగాయా? అనేది అధికారులకు పట్టడం లేదు. గని తవ్వకాలకు లీజు పొందిన భూమి మేరకు సరిహద్దు రాళ్లను గుర్తించి, రాళ్లను పాతడంలో రెవెన్యూ, మైనింగ్ శాఖలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు లేపోలేదు. దీంతో అక్రమ మైనింగ్‌కు ఆస్కారం కలుగుతోంది. సబ్‌కలెక్టర్ లేదా ఇతర జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పర్యటనకు వచ్చినప్పుడు రెండు శాఖల అధికారులు కాస్తా హడావిడి చేయడం తప్ప.. వాస్తవానికి అక్రమ మైనింగ్ వ్యవహారాల నిరోధానికి, సరిహద్దుల ఏర్పాటుపై తీసుకుంటున్న చర్యలు నామా మాత్రమేనని స్పష్టమవుతోంది. దీంతో లీజుల అనుమతి, రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన లక్షల ఆదాయానికి అక్రమార్కులు గండికొడుతున్నారు.

రాజకీయ అండతో బడా వ్యక్తుల మైనింగ్..

తాండూరు ప్రాంతంలో ఉన్న నాపరాతి గనులను లీజు పొందిన వారు కాకుండా ఇతరులు మైనింగ్ జరుపుతున్నారు. రైతులకు అసైన్డ్ చేసిన లబ్ధిదారుల నుంచి కొందరు బడా వ్యక్తులు భూములను కొనుగోలు చేసి మైనింగ్ జరుపుతున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక – తెలంగాణ రాష్ట్రాల మధ్య భూముల సరిహద్దులను సాకుగా చూపుతు అక్రమార్కులు ఇష్టారాజ్యంగా మైనింగ్‌కు పాల్పడుతున్నారన్న విమర్శలున్నాయి.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు శూన్యం

మైన్స్ విజిలెన్స్ అధికారుల తనిఖీల జాడ లేదు. నిబంధనల విరుద్ధంగా నాపరాతి తవ్వకాలు, అక్రమంగా రవాణా, ఆక్రణలను అరికట్టాల్సిన మైన్స్ విజిలెన్స్ విభాగం అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు విభాగం ఉందా? లేదా? అనే అనుమానాలు కలుగుతుండటం గమనార్హం.

ఫిర్యాదు చేస్తే చర్యలు



ప్రభుత్వ భూముల్లోని నాపరాతి గనుల్లో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం. ఫిర్యాదు చేసిన వారి వెంటే వీఆర్వో, ఆర్‌ఐలను పంపి విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం. వారి ఆదేశం మేరకు తదుపరి చర్యలుంటాయి.

– రాములు, తహసీల్దార్, తాండూరు మండలం

తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడుతున్న వారికి జరిమానాలు విధించాల్సిన విజిలెన్స్ అధికారులు నిద్రావస్థలో ఉండటంతో గనులను అడ్డగోలుగా కొల్లగొడుతూ అక్రమార్కులు నాపరాతి అక్రమ రవాణా జోరుగా సాగిస్తున్నారు. కొందరి అధికారుల చేతివాటం కారణంగా చెక్‌పోస్టు మీదుగా సాగుతున్న అక్రమ రవాణాకు కళ్లెం వేసే వారు లేకుండాపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రెండు శాఖల అధికారులు అక్రమ మైనింగ్ వ్యవహారాలకు చెక్‌పెడితే ప్రభుత్వానికి ప్రతి ఏటా రూ.కోట్లలో ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

నిఖా..దగా.!

సాక్షి, హైదరాబాద్:

- అరబ్ షేకులకు యువతుల తనఖా
- దళారులదే పాపం... ఖాజీలదీ సగ భాగం
- బాధితుల్లో పాతబస్తీ యువతులే అధికం
- ప్రభుత్వ నిర్లక్ష్యానికి తోడు పోలీసుల వైఫల్యం

పేదరికం పాతబస్తీ యువతుల పాలిట శాపంగా మారుతోంది. తెలిసీ తెలియని వయసులో తల్లిదండ్రుల మాటలకు తలొగ్గి, బంధువుల ఉచ్చులో పడి అరబ్బు షేకులకు ఎరగామారుతున్నారు. కొన్ని సందర్భాల్లో పేదరికం కారణంగా అమ్ముడుపోతున్నారు. నిత్య దారిద్ర్యం నుంచి తమ బిడ్డలకు విముక్తి లభిస్తుందనే ఉద్దేశంతో మనసు చంపుకుని తల్లిదండ్రుల ఇందుకు సిద్ధపడుతున్నా వారి ఆశలు కొన్నాళ్లకే అడియాసలవుతున్నాయి. గురువారం వెలుగులోకి వచ్చిన 'పుత్తడి బొమ్మ' ఉదంతం తీవ్ర కలకలం సృష్టించింది. కొన్నాళ్ల క్రితం పాతబస్తీకి చెందిన పేద ముస్లిం మహిళలు ఇద్దరిని అక్రమంగా అరబ్ దేశానికి తరలిస్తున్న ఒమన్ దేశస్తుడు అల్‌ఖురేషి అల్ సలీంతో పాటు అతనికి సహకరించిన సురియాబేగంను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పట్టుకున్నారు. ఖాజాపురా, కిషన్‌బాగ్ ప్రాంతాలకు చెందిన ఫర్జానా బేగం, జరీనాబేగం, లకు విముక్తి కల్పించారు. రాజధానిలో ఈ తరహా ఉదంతాలు కొత్తేం కాదు. భవానీనగర్‌కు చెందిన సమీనా బేగం, నజియా బేగం, హాఫిజ్‌బాబానగర్‌కు చెందిన రషీదాబాను, జహనుమకు చెందిన ఫాతిమా బేగం, తాజాగా ఈ వరుసలో 'పుత్తడిబొమ్మ' కూడా చేరింది.

దళారులదే కీలకపాత్ర...

'పుత్తడిబొమ్మ' విషయంలో ఆమె మేనత్తే విలన్. పేదరికంలో ఉన్న అమాయక యువతులకు అరబ్బు షేకులతో నిఖా పక్కా చేయడంలో దళారులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. షేకులు ఇచ్చే డబ్బుకు కక్కుర్తిపడే వీరు గుట్టుచప్పుడు కాకుండా తమ ఇళ్లల్లో పెళ్లిళ్లు జరిపిస్తూ పోలీసుల కంటపడకుండా జాగ్రత్తపడుతున్నారు. ఈ తతంగంలో ఖాజీలదీ సగభాగం ఉంటోంది. మరికొన్ని సందర్భాల్లో దళారుల సహకారంతో యువతులను గుర్తిస్తున్న షేకులు, ఉద్యోగాల ఎరవేసి వారి పేరుతో నకిలీ ధ్రువీకరణపత్రాలు సృష్టించి అరబ్బు దేశాలకు తరలిస్తున్నారు. అక్కడకు వెళ్లిన తరవాత వారు నరకం చూస్తున్నారు. కొన్నాళ్ల క్రితం శంషాబాద్‌లో పట్టుబడిన యువతుల విషయంలోనూ ఇదే జరిగింది. పేదరికంతో బాధపడుతున్న వీరికి ఉపాధి చూపిస్తానని మొఘల్‌పురకు చెందిన సురయాబేగం మధ్యవర్తిగా వ్యవహరించింది. ఇందుకు గాను రూ. 40 వేలు తీసుకుంది. ఫర్జానాకు ఒమన్‌లో ఉంటున్న అల్ జహేద్ అలీతో, జరీనాకు తమీజ్ తౌవుకుల్లాతో ముంబైలో వివాహం జరిగినట్లు తప్పుడు పత్రాలు సృష్టించారు. వీటి ఆధారంగా సౌదీకి తరలించేందుకు ప్రయత్నించి పట్టుబడ్డారు. ఇలా చిక్కుతున్న వారు చాలా తక్కువనే చెప్పాలి. వ్యవస్థల కళ్లు గప్పి విదేశాలకు 'అక్రమ రవాణా' అవుతున్న మైనర్లు, యువతులు ఎక్కువ సంఖ్యలోనే ఉంటున్నారని తెలుస్తోంది.

అప్పట్లో ఓకే...

80వ దశకం నుంచి అరబ్బు షేకులతో నగర బాలికల వివాహాలు జరుగుతున్నాయి. అప్పట్లో ఇవి నిజాయితీతో కూడి ఉండేవి. 1990 తరవాత ఈ తీరు పూర్తిగా మారిపోయింది. కాంట్రాక్టు, తాత్కాలిక పెళ్లిళ్లు, బోగస్ పెళ్లిళ్ల ద్వారా మహిళలు, బాలికల అక్రమ రవాణా తెరపైకి వచ్చింది. ఈ వ్యాపారం ఉపందుకుంటున్న తరుణంలో 13 ఏళ్ల బాలిక అమీనాను ఓ వృద్ధ అరబ్బు షేకు పెళ్లి చేసుకుని తీసుకువెళుతుండగా ఎయిర్‌హోస్టెస్ గుర్తించడంతో విషయం రట్టుకావడం, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అమీనా ఉదంతం నేపథ్యంలో పోలీసులు కొన్ని చర్యలు తీసుకోవడంతో ఈ తరహా నిఖా దగాలు కొంత వరకు తగ్గుముఖం పట్టాయి. అయితే సరైన చట్టాలు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం, ఉన్న వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో పోలీసుల వైఫల్యం కారణంగా మళ్లీ ఊపందుకుంటున్నాయి.



అప్రమత్తతే రక్ష

- ఇతర దేశస్తులతో పెళ్లిళ్లు జరిపించే సమయంలో ఖాజీలు, ఉద్యోగాల పేరుతో ఎరవేస్తున్నప్పుడు దళారులదే పూర్తి బాధ్యత కాకుండా తల్లిదండ్రులు స్థానిక పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా చేస్తే కనీసం అవతలి వ్యక్తి పూర్వాపరాలు కొంత వరకైనా బయటపడే అవకాశం ఉంది.
- అరబ్బులతో పెళ్లిళ్లు జరిపించే ముందు ఖాజీలు తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి అనుమతి తీసుకోవాలనే నిబంధన అనివార్యం.

ఖాజీలు తప్పనిసరిగా వయస్సు ధ్రువీకరణపత్రాలను పరిశీలించాలి

- అమ్మాయిల అంగీకారానికీ తగిన ప్రాధాన్యం ఇవ్వాలి.
- యువతులు, బాలికలను ఇతర దేశాలకు పంపించడానికి తయారు చేసిన పత్రాలను తల్లిదండ్రులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. అవసరమైతే న్యాయపరమైన సలహాలు తీసుకోవాలి.
- ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి వివాహం జరిగినట్లు, భర్త దగ్గరకు వెళ్తున్నట్లు పత్రాలు సృష్టిస్తే అనుమానించాల్సిందే.

మల్‌రెడ్డిగూడెంలో విషాదం


మల్లేశం (ఫైల్)

మోమిన్‌పేట(వికారాబాద్): ఆర్టీసీలో ప్రైవేట్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్న మల్లేశం(28) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఆయన స్వగ్రామం మల్‌రెడ్డిగూడెంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గురువారం సాయంత్రం ఆయన బైకుపై శంకర్‌పల్లి నుంచి స్వగ్రామం మల్‌రెడ్డిగూడెం వస్తుండగా అదే మండలంలోని మన్‌సాన్‌పల్లి గేటు వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనను చికిత్స నిమిత్తం సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. నగరంలో చికిత్స పొందుతున్న మల్లేశం అదే రోజు పరిస్థితి విషమించి మృతిచెందాడు. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న మల్లేశం మృతితో కుటుంబీకులు, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుడికి భార్య లలిత, కుమారులు చందుకుమార్, భార్గవ్ ఉన్నారు. మల్లేశం అందిరితో కలివిడిగా ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఈమేరకు అంత్యక్రియలు నిర్వహించారు.

బంధువుల వద్దకు వెళ్లొచ్చేసరికి ఇంటికి నిప్పు


కాలిపోయిన సామగ్రి

కుల్కచర్ల(పరిగి): కుటుంబీకులు ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లొచ్చేసరికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. దీంతో సామగ్రి పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటన కుల్కచర్లలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ప్రభావతి తన ముగ్గురు కూతుళ్లతో కలిసి ఉంటోంది. ఐదు రోజుల క్రితం ఆమె తన కుమార్తెలతో కలిసి హైదరాబాద్‌లో బంధువుల వద్దకు వెళ్లింది. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆమె ఇంటి తాళం విరగ్గొట్టి నిప్పంటించారు. దీంతో ఇంట్లో ఉన్న చీరలు, సామగ్రి, ధాన్యం, బియ్యంతోపాటు ప్రభావతి కూతుళ్ల పుస్తకాలు, సర్టిఫికెట్లు పూర్తిగా కాలిపోయాయి. శుక్రవారం ఇంటికి చేరుకున్న బాధితురాలు ప్రభావతి విషయం గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్‌ఐ చంద్రకాంత్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నారు.

మొయినాబాద్‌లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు

మొయినాబాద్(చేవెళ్ల): మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పది మందిపై కేసులు నమోదయ్యాయి. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. 4 కార్లు, 2 ఆటోలు, 4 బైకు డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్సై తెలిపారు.

పరారీలో ఫీడ్ కంపెనీ యజమాని

ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు

ధారూరు(వికారాబాద్): మండల పరిధిలోని దోర్నాల్ శివారులో ఏర్పాటు చేసిన ఫీడ్ కంపెనీలో పశువ్యర్థాలతో నూనె తయారు చేసిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ ఉపేందర్ తెలిపారు. కంపెనీ యజమాని పరారీలో ఉన్నాడన్నారు. ఈమేరకు మేనేజర్ రుస్తుంఖాన్, సూపర్‌వైజర్ మహబూబ్‌అలీని శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఆయన తెలిపారు. మరియా కంపెనీ యాజమాన్యం కోళ్లదాణా తయారీ కోసం అనుమతులు తీసుకొని జంతువుల వ్యర్థాలతో అక్రమంగా కల్తీనూనె, ఎముకల పౌడర్‌తో దాణా, డాల్డాను తయారు చేస్తున్నట్లు ఫిర్యాదు అందినట్లు సీఐ ఉపేందర్ వివరించారు. తాము రెవెన్యూ అధికారులతో కలిసి కంపెనీని సీజ్ చేశామని, అప్పటి నుంచి యజమాని మతులుబ్‌ఖురేషి పరారీలో ఉన్నారని ఆయన చెప్పారు. కంపెనీ వద్ద పోలీసు బందోబస్తు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

కారు ఢీకొని వృద్ధురాలి మృతి


చంద్రమ్మ మృతదేహం

అనంతగిరి(వికారాబాద్):కారు ఢీకొని ఓ వృద్ధురాలు తీవ్రంగా గాయపడి దుర్మరణం పాలైంది. ఈ సంఘటన వికారాబాద్ పట్టణంలోని కొత్తగడిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగడి గ్రామానికి చెందిన చింతలబోగుడ చంద్రమ్మ(70) రాత్రి 8.30 గంటల సమయంలో కొత్తగడిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదుట రోడ్డు దాటుతుంది. అదే సమయంలో నవాబ్‌పేట వైపు నుంచి వికారాబాద్ వైపు వస్తున్న కారు (ఏపీ 20 కె 2620) ఆమెను బలవంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. ఈవిషయాన్ని గమనించిన స్థానికులు వృద్ధురాలిని ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతిచెందింది. ఈమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతుల హైరానా

శంషాబాద్ రూరల్(రాజేంద్రనగర్): రాత్రి వేళల్లో పశువుల పాకలోకి దూరి దాడికి పాల్పడుతున్న హైనా బోన్లలో చిక్కడం లేదు. హైనాను పట్టుకోవడానికి అటవీశాఖ అధికారులు ఆయా ప్రాంతాల్లో బోన్లను ఏర్పాటు చేశారు. మహేశ్వరం మండల గొల్లూరు శివారులో వందల ఎకరాల్లో అడవి విస్తరించి ఉండగా.. ఈ ప్రాంతం నుంచి హైనా వచ్చి దాడికి పాల్పడుతుందని భావిస్తున్నారు. మండలంలోని బుర్జుగడ్డ తండా, పెద్దషాపూర్‌తండాలోని రెండు చోట్ల హైనా దాడి చేయడంతో దూడ, ఆవు మృతి చెందాయి. రంగంలోకి దిగిన అటవీ అధికారులు అడవి సమీప ప్రాంతాల్లో ఉన్న పశువుల పాకల వద్ద బోన్లు, సీసీ కెమెరాలు అమర్చారు. హైనాను ఆకర్షించడానికి బోన్లలో మేక పిలల్లను వదులుతున్నారు. మేక పిల్లల అరుపులకు హైనా వచ్చి బోనులో చిక్కుకునేలా ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల కిందట బోన్లు, సీసీ కెమెరాలు అమర్చగా.. ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. బుర్జుగడ్డతండాలో దాడి చేసిన వారం రోజులకు పెద్దషాపూర్ తండాలో హైనా దాడి చేయగా.. మరికొన్ని రోజుల వరకు బోన్లు, సీసీ కెమెరాలను అక్కడే పెట్టి హైనా కోసం అధికారులు వేటను కొనసాగించాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా.. హైనా దాడితో పశువులు మృతి చెందడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ సమయంలో వచ్చి పశువులపై దాడికి దిగుతుందోనని రైతులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
26.1°/23.9°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 దేలింగ్‌బాజ్ 2

పాడి-పంట



వరి పైరుకు యూరియా చల్లుతున్న రైతు

పైరుకు నేస్తం

ఏఈఓ ప్రసన్న లక్ష్మి

వేపపూత యూరియా

కుల్కచర్ల(పరిగి): సాధారణ యూరియా లోని నత్రజని పోషకాన్ని పంటలు పూర్తిగా ఉపయెగించుకోవడం లేదు. దీంతో చాలా వరకు నత్రజన భూమిలోకి వృథాగా పోతుంది. ఈ క్రమంలో మార్కెట్‌లోకి వచ్చిన వేపపూత యూరియా పైరుకు నేస్తంగా మారింది. దీనికి సంబంధించిన పలు విషయాలను కుల్కచర్ల ఏఈఓ ప్రసన్న లక్ష్మి రైతులకు వివరించారు.

వేపపూత యూరియా

రెండు విలువైన ప్రక్రియల సమ్మిళతంగా వేపపూత యూరియా పొందుతుంది. గాలి, సహజ వాయువుల ఆధారంగా యూరియా తయారీ మొదటి అంశం, ఆ తర్వాత సన్న యూరియా తయారీ సమయంలో చివరి దశలో తయారైనా సన్న యూరియా మీద ఒకేలా వేపనూనే పూతగా పట్టించం రెండో అంశం. వేపనూనె యూరియా మీద ఒక పొరలా ఏర్పాటు చేయడం వల్ల రైతులకు పలు లాభాలు ఉన్నాయి. ముఖ్యంగా యూరియా ద్వారా విడుదలయ్యే నత్రజని పోషకం నెమ్మదిగా మొక్కలకు అందుబాటులో ఉంటుంది. వేపపూత యూరియా వినియోగ సామర్థ్యం 10 – 15 శాతం పెరుతుంది. పంట దిగుబడి 5 –10 పెరిగేందుకు ఆస్కారం ఉంది.

అదనపు లాభాలు

సాధారణ యూరియా తేమను గ్రహించి బస్తాల్లో కొంతమేర కరగడం, గడ్డ కట్టడం జరుగుతుంది. వేపపూత యూరియా ఇటువంటి సమస్య ఉండదు. వేపనూనె పొరగా ఉండడం వల్ల తేమను త్వరగా గ్రహించ లేదు. భూమిలో తేమ అధికంగా ఉన్న సమయంలో వర్షాకాలంలో పంటకు అందించే ఎరువులో మొక్కలకు అనుకూలంగా భూమి లోపలి పొరల్లోకి చేరుతుంది. అయితే వేపపూత యూరియాలో ఇటువంటి సమస్య ఎదురు కాదు. వేపపూత యూరియాకు నీటిలో కరిగిపోయే గుణం చాలా తక్కువ సాధారణ యూరియా సూర్య రశ్మి నేరుగా తాగడం వల్ల ఆవిరి అవుతుంది. దీనివల్ల నత్రజని వృథా అవుతుంది. వేపపూత యూరియా భూమిలో ఉండే నైట్రిఫైయింగ్ బ్యాక్టీరియా అమ్మోనియా రూపంలో ఉన్న నత్రజనిని నైట్రేట్ రూపంలో ఉన్న నత్రజని నీటిలో బాగా కరిగి మొక్కల వేర్లకు అందనంత లోతుల్లోక్లి జారిపోతుంది. వేపపూత యూరియాకు భూమిలో ఉండే నైట్రిపియింగ్ బ్యాక్టీరియా సంహరించే స్వభావం ఉంటుంది. దీనివల్ల నైట్రేట్ రూపంలో వృథా అయ్యే నత్రజని శాతం బాగా తగ్గుతుంది. వరి పంటలో మురుగు నీటి వసతి సక్రమంగా లేకపోతే నైట్రేట్ రూపంలో ఉన్న నత్రజని వాయు రూపంలోకి నత్రజని మారదు. యూరియా 20 శాతం మేర పొడి ఉండే అవకాశం ఉంది. తయారీలో రవాణాలో సన్న యూరియా పొడిశాతంతో రైతులకు నష్టం వస్తుంది.

ఇలా వాడాలి..

పంట అవసరాలకు అనుగుణంగా రెండు ధఫాలుగా వేపపూత యూరియాను భూమిలో తేమ ఉన్నప్పుడే వేయాలి. వరి లాంటి పంటలతో నీటిని తీసి వేసి యూరియా చల్లిన మరుసటి రోజు నీరు పెట్టాలి. తేలిక భూముల్లో తేలిక పాటి తడి ఇచ్చే ముందు వేసిన ఎలాంటి ఇబ్బంది లేదు. సాయంత్రం సమయాల్లో ఎరువు వేయడం వల్ల వృథాశాతం తగ్గించుకోవచ్చు. డ్రిప్ ద్వారా అందించడం వల్ల నత్రజని వృథా శాతం తగ్గుతుంది. నత్రజని ధాతువు, లోపించిన నీటి సరఫరా తగినంతగా లేకపోయినా ఎరువును పంట మీద పిచికారీ చేసి ప్రయోజనం పొందవచ్చు. భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వేయడం మంచిది. దుక్కిలో కంపోస్టు ఎరువులు వేయడం వల్ల వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	130	150

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



మట్టి గణపతులనే పూజిద్దాం



మాట్లాడుతున్న ఎంపీ మల్లారెడ్డి

ఎంపీ మల్లారెడ్డి

హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని ఎంపీ మాల్లారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ జాతీయ హరితదళం (టీఎన్‌జీసీ) ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలోని సీఎంఆర్ స్కూల్‌లో మట్టి గణపతుల తయారీపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హాని జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం మట్టి గణపతులను పూజించాలని సూచిస్తోందన్నారు. వీటి తయారీని ఓ ఉద్యమంగా చేపడుతోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో గణపతి ప్రతిమలు తయారు చేయించి, బహుమతులు అందజేశారు. టీఎన్‌జీసీ ప్రాజెక్టు ఆఫీసర్ టి.రాధిక పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పూలు, కాయలు, ఆకులు, చెట్టు బెరడుతో తయారు చేసిన సహజ రంగులను విద్యార్థులకు చూపించి, వాటి తయారీ విధానాన్ని తెలిపారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఈఓ బాలునాయక్, ఎన్‌జీసీ కో–ఆర్డినేటర్ జి.ప్రభాకర్, స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..

వికారాబాద్ : 97053 48161
వికారాబాద్ అర్బన్ : 99598 42701
ధారూరు : 97053 47267
నవాబుపేట : 8978725066
మోమిన్‌పేట్ : 97053 47269
బంట్వారం : 99488 10667
మర్పల్లి : 95738 37413
అనంతగిరి : 99593 24600

సాక్షి వికారాబాద్
శనివారం | ఆగస్టు | 19 | 2017

మన వికారాబాద్



ధారూరు: తాండూర్– వికారాబాద్ ప్రధాన మార్గంలో మండలం బాచారం గ్రామంలో సమీపంలో ఉన్న యు టర్న్ మలుపు ప్రమాదకరంగా ఉంది. ఈ రోడ్డులో లారీలు, ఇతర వాహనాలు తరచూ బోల్తాపడుతున్నాయి. వాహనాల్లో తరలిస్తున్న విలువైన సామగ్రి ధ్వంసమవుతోంది. ఈ మలుపులో కనీసం స్పీడ్ బ్రేకులు కూడా లేకపోవడంతో వాహనదారులు అతివేగంగా వెళ్తున్నారు.

వాట్సప్ చేయండి..



మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

ఆటకు అనుకూలమేది?

- పిల్లల ఆటకు ఉపయోగపడని పార్కులు
- గుబురుగా పెరిగిన పిచ్చిమొక్కలు
- రూ.లక్షల్లో నిర్వహణ ఖర్చులు



ఖాజనస్‌సీబాగ్‌లో పిచ్చి మొక్కలతో నిండిన పార్కు



గాంధీ పార్కులో పిచ్చి మొక్కలు

వికారాబాద్ అర్బన్: మున్సిపల్ పరిధిలో ఉన్న పార్కులు పిల్లల ఆటలకు పనికిరాకుండా పోతున్నాయి. పట్టణంలోని పార్కుల్లో పిచ్చి మొక్కలు మొలిసి ఆడుకోవడానికి, వాకింగ్‌కు కూడా ఇబ్బందికరంగా మారింది. పిల్లలు ఆడుకునేందుకు పట్టణంలో ఆరు పార్కులను అనుకూలంగా ఉంచుతున్నట్లు, ఆట వస్తువులు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ అధికారులు రికార్డులో చూపుతున్నారు. వాస్తవానికి పార్కుల్లో ఆట వస్తువులు లేవు. మునిసిపల్ పక్కనే ఉన్న గాంధీ పార్కులో కొన్ని ఆట వస్తువులు ఉన్నా పిచ్చి మొక్కలు భారీగా పెరగడంతో చిన్నారులు అక్కడికి వెళ్లడానికి భయపడుతున్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో పార్కులున్నా వాటి నిర్వహనను అధికారులు ఏనాడో మర్చిపోయారు. పార్కుల నిర్వహణకు మాత్రం ఏటా దాదాపు పది లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు అధికారులు లెక్కలు చూపుతున్నారు. ఏటా ఆట వస్తువులు కొనుగోలు చేస్తున్నట్లు, పార్కులను శుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య సిబ్బందిని ఉపయోగిస్తున్నట్లు చెబుతున్నారు. కాని ఏ పార్కులో కూడా పారిశుద్ధ్య పనులు చేయడంలేదు. దీంతో పార్కులు చెత్త డంపింగ్ యార్డులుగా మారాయి.

పట్టణవాసులకు కొంత అనువుగా ఉన్న ఒకే ఒక గాంధీ పార్కు కాస్త వర్షం పడితే చా లు నీటితో నిండుతోంది. ఇందులో పిల్లలు, పెద్దలు వెళ్లకుండా మారుతోంది. బీటీఎస్‌లోని పార్కులో ఆట వస్తువులున్నా ఉపయోగపడడం లేదు. సాకేత్ నగర్‌లోని పార్కు చుట్టూ పిచ్చి మొక్కలు మొలవడంతో పార్కు పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఖాజనస్‌సీ బాగ్‌లో పార్కు నిర్వహణ దుర్భరంగా ఉంది. వ్యర్థాలను పార్కులోనే వేస్తుండడంతో పార్కు కాస్త డంపింగ్ యార్డుగా మారింది. గాంధీ కాలనీ సమీపంలో ఉన్న పార్కుల్లో ఆటవస్తువులు ఉన్నా నిర్వహణ లేక తుప్పుబట్టాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పార్కులను బాగుచేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

అభివృద్ధికి సహకరించండి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

మోమిన్‌పేట: అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ రత్నమ్మ కోరారు. మండలంలోని ఇజ్రా చిట్టంపల్లిలో రూ.4లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10లక్షల ప్రోత్సాహక నిధులు విడుదల చేసిందన్నారు. ఆ నిధుల నుంచి సీసీ రోడ్డు పనులు, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరి సహాయం అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, నాయకులు సుభాష్, ఏఈఈ ప్రణీత్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో నాయకులు

ధారూరు: పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదును మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించారు. మండలంలోని తరిగోప్పుల, మైలారం, నాగారం, మోమిన్‌కలాన్, మోమిన్‌ఖుర్దు, దోర్నాల్, స్టేషన్ ధారూరు, ధారూరు గ్రామాల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు సతీష్‌కుమార్ మాట్లాడుతూ పీఆర్‌సీ బకాయిలు, మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్‌కేర్ లీవ్‌ల మంజూరు, సకలజనుల సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు 16 రోజుల నగదు రహిత సెలవులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీ.కృష్ణ, బాధ్యులు మహేందర్, ఎం.మల్లికార్జున్, ధన్‌రాజ్, జీ.మల్లికార్జున్, సుదర్శన్, శ్రీనివాస్ యాదగిరి, కృష్ణమూర్తి, రాఘవేందర్, నర్సింహులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సదస్సులు



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

నవాబుపేట: సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ యాదయ్య అన్నారు. మండలంలోని వట్టిమీనపల్లి, యాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను శుక్రవారం నిర్వహించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి ఒకే పాసుపుస్తకం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతీ రైతు వారి భూములను ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. కుటుంబ యజమాని మరణిస్తే అతని పేరుమీద ఉన్న భూమిని వారసులకు బదిలీ చేయించుకోవాలన్నారు. ఎవరి భూములను వారు సరి చేసుకుని హద్దులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు విజయ్‌భాస్కర్, వెంకటేష్, చాంద్‌పాష. రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించేవరకూ సమ్మె



మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

అనంతగిరి: తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని సెర్ప్ మండల స్థాయి ఉద్యోగులు తెలిపారు. అకౌంటెంట్, ఆపరేటర్, అటెండర్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు మోకాళ్లపై కూర్చొని శుక్రవారం నిరసన వ్యక్తంచేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెర్ప్ ఉద్యోగులు పట్టణంలోని డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ తాము పన్నెండేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్నా పర్మినెంట్ చేయడం లేదన్నారు. కనీస వేతనం రూ.18,500లు, అటెండర్లకు రూ.10,500లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, చెన్నయ్య, నవీన్, లక్ష్మి, ఆయా మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఆ రోడ్డు నాలుగు వరుసలేనా?



ధారూరు: తాండూర్–వికారాబాద్‌ల మధ్య ఉన్న డబుల్ లేన్ రోడ్డును నాలుగు లేన్లుగా మారుస్తున్నట్లు ప్రకటించింది. ధారూరు నుంచి తాండూర్ మార్గంలో సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చడంలోను వెడల్పు తగ్గించారు. నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణం అంటే మొత్తం 48 ఫీట్ల రోడ్డుగా నిర్మించాలి. నాలుగు లైన్లకు బదులుగా మూడు లేనులుగా అవుతున్నాయన్న అనుమానాలున్నాయి.

- పి.బల్వంత్‌రెడ్డి, రైతు, ధార్మపూర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

22లోగా దరఖాస్తు చేసుకోవాలి : డీఈఓ

అనంతగిరి(వికారాబాద్): జిల్లాలోని కోట్‌పల్లి, దౌల్తాబాద్‌లలో కొత్తగా మంజూరైన వ్యాయామ ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయుటకు అర్హులైన స్థానిక అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ దీపిక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తులను వికారాబాద్ పట్టణంలోని డీఈఓ కార్యాలయ ఆవరణలోని సర్వశిక్ష అభియాన్ సెక్షన్ నందు ఈనెల 22 సాయంత్రం 5గంటల లోపు అందజేయాలన్నారు. ఇంటర్వ్యూ, ప్రతిభ ఆధారిత ప్రదర్శన, పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుందన్నారు.

పూజలకు ఆలయాల ముస్తాబు

మోమిన్‌పేట(వికారాబాద్):

శ్రావణమాసంలో ఆఖరి శనివారం, సోమవారం ప్రత్యేక పూజలు అందుకునేందుకు రామలింగేశ్వరస్వామి ముస్తాబయ్యాడు. ఆహ్లాదకరమైన ప్రదేశంలో చుట్టూ పెద్దపెద్ద బండ రాళ్ల నడుమ దేవాలయం ఎదుట నుంచి జల జలా పారుతున్న నది ఒడ్డున వెలసిన శ్రీ రామలింగేశ్వరస్వామికి శ్రావణ మాసంలో ఆఖరి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే స్వామి అనుగ్రహిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. స్వామివారి కొలను నుంచి నీటిని తీసుకెళ్లి పంట పొలంలో చల్లితే క్రిమికీటకాలు ఆశించవని భక్తుల నమ్మకం. ఆనాడు శ్రీరాముడే స్వయంగా తన చేతుల మీదుగా శివలింగాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశాడని అందుకే రామలింగేశ్వర స్వామిగా ప్రఖ్యాతిగాంచిందని భక్తులు చెప్పుకుంటారు. మండల పరిధిలోని రాళ్లగుడుపల్లి సమీపంలో రామలింగేశ్వరస్వామి దేవాలయం ఉంది. చుట్టూ ఎత్తైన బండరాళ్ల నడుమ చల్లటి ఆహ్లాదకరమైన ప్రదేశంలో దేవాలయం ఉండడం వల్ల భక్తులు చాలామంది వస్తుంటారు. శ్రావణమాసంలో ఆఖరి శని, సోమవారం భక్తులు అధికంగా స్వామివారికి పూజలు, అభిషేకాలు చేస్తారు. మండల ప్రజలతో పాటు మర్పల్లి, బంట్వారం, వికారాబాద్ మండలాలు, సంగారెడ్డి జిల్లా నుంచి భక్తులు అధికంగా వస్తుంటారు. ముఖ్యంగా భక్తులు ఎడ్లబండ్లపై వస్తుండడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.



ముస్తాబైన రామలింగేశ్వస్వామి దేవాలయం



ధారూరులో పూజలందుకుంటున్న శివలింగం

రేపు లక్ష బిల్వార్చన

ధారూరు(వికారాబాద్): మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో లక్ష బిల్వార్చన పూజను ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి చెన్నబసవయ్యస్వామి తెలిపారు. ఉదయం 9 గంటలకు కపిలేశ్వర స్వామికి రుద్రాభిషేకం, 11 గంటలు లక్ష బిల్వార్చన, 12 గంటలకు శ్రీవీరభద్రేశ్వరస్వామి, దుర్గామాతకు ప్రత్యేక అలంకరణ, మధ్యాహ్నం 2 గంటలకు అన్నదానం నిర్వహించనున్నట్లు వివరించారు. సాయంత్రం 4 గంటలకు స్వామి పల్లకీ సేవ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు. లక్ష బిల్వార్చన కార్యక్రమంలో పాల్గొనే భక్తులు త్రిదళ పత్రిని ఎవరికి వారే తీసుకురావాలని ఆయన తెలిపారు.

మార్పు రావాలి

మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

మోమిన్‌పేట(వికారాబాద్): ప్రతి ఒక్కరిలో మార్పు వచ్చినప్పుడే సమాజంలో మార్పు వస్తుందని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని టేకులపల్లిలో ఉన్న మాదిగ గడ్డకు ప్రశాంత్ నగర్ పేరు పెట్టి ప్రసాద్‌కుమార్ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. అంబేడ్కర్, స్వామి వివేకానందుని విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక ముందు దళితులు చదువుకునేందుకు కూడా అవకాశం లేకుండేనన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం దళితులకు అన్ని అవకాశాలు ఇస్తోందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అవకాశం కల్పిస్తున్నందున ప్రతి ఒక్కరూ సద్వియోగం చేసుకుని మార్పు దిశగా పయనించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రశాంత్‌నగర్‌లో ప్రతిఒక్కరూ ప్రశాంతంగా జీవించాలన్నారు. అభివృద్ధి కోసం ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. ప్రతీ యువకుడు చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వేమారెడ్డి, సర్పంచ్‌లు పర్మయ్య, పోచయ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శంకర్, ఎంపీటీసీ సభ్యుడు రఘునందన్‌గౌడ్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుభాష్‌గౌడ్, శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లేశ్, శ్రీనివాస్, అరవింద్‌గౌడ్, రవి, జాన్సన్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



టేకులపల్లిలో మాట్లాడుతున్న ప్రసాద్‌కుమార్

ఘనంగా గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అనంతగిరి(వికారాబాద్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వికారాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో పార్టీ తెలంగాణ అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం కోళ్ల యాదయ్య మాట్లాడుతూ తెలంగాణలో గట్టు శ్రీకాంత్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. పార్టీని గ్రామస్థాయిలో నుంచి బలోపేతం చేయడానికి కమిటీలు వేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ తెలంగాణలో కీలక పాత్ర పోషించేలా నిర్మితమవుతుందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి సూచన, సలహాలతో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అమోఘమన్నారు. రాబోయే ఎన్నికల్లో గట్టు శ్రీకాంత్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ బలీయమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడ పర్యటించిన ప్రజలు, రైతులు పార్టీ వైపు స్వచ్ఛంధంగా వస్తున్నారన్నారు. స్వర్గీయ నేత రాజశేఖర్‌రెడ్డి ఈ ప్రాంతానికి చేసిన సేవలను మరువలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్, కార్యదర్శులు రమేష్, రాజు నాయక్, సత్యనారాయణరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వసంత్‌కుమార్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షుడు రజిని, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు అరవింద్, పట్టణ ప్రధాన కార్యదర్శి బెనర్జీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు సాయి, టౌన్ యూత్ ప్రెసిడెంట్ రవి, నాయకులు చరణ్‌రాజు, పాషా, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి లగోరి పోటీలు ప్రారంభం

అనంతగిరి(వికారాబాద్): 5వ జాతీయ జూనియర్ లగోరి చాంపియన్ షిప్ పోటీలు నేటినుంచి ప్రారంభంకానున్నాయి.

ఈ పోటీలను వికారాబాద్‌లోని బ్లాక్‌గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. మొత్తం 18 రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. పోటీలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. పాల్గొనే జట్లు శుక్రవారం రాత్రి వరకు చేరుకోనున్నాయని లగోరి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ తెలిపారు. పోటీలు శనివారం ఉదయం ప్రారంభమయ్యి ఆదివారం సాయంత్రం వరకు ముగుస్తాయని తెలిపారు.

రోడ్డుకు ఇరువైపులా మొక్కలు

పరిగి: మండల పరిధిలోని సయ్యద్‌పల్లి అనుబంధ గ్రామమైన రావులపల్లికి వెళ్లే దారి వెంబడి ఉపాధి కూలీలతో సంబంధిత అధికారులు శుక్రవారం మొక్కలు నాటించారు. హరితం.. ఆర్భాటం శీర్శికతో సాక్షిలో వచ్చిన కథనంపై ఉపాధి అధికారులు స్పందించారు. ఈ మేరకు ఉపాధి కూలీలతో రోడ్డుకు ఇరువైపులా గుంతలు తీయించి, మొక్కలు నాటారు. కొంతకాలంగా వర్షాలు కురవనందున మొక్కలు నాటలేదని వారు తెలిపారు.



మొక్కలు నాటుతున్న ఉపాధి కూలీలు

సాక్షి ఎఫెక్ట్..

రేపు టీయూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం

అనంతగిరి(వికారాబాద్): టీయూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని పట్టణంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు విఠల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక వైష్ణవి ఉన్నత పాఠశాలలో ఈ సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి హాజరవుతున్నారని, సభ్యులు సకాలంలో రావాలని ఆయన కోరారు.

కాంగ్రెసోళ్లకు అభివృద్ధి కనిపిస్తలేదా?

- ఎమ్మెల్యే కంటే ఎక్కువగా తిరుగుతున్నా
- ఎన్నికల్లో పోటీకి కొత్త వారు వస్తారు..పోతారు.. నేను ఇక్కడే ఉంటా
- టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు: టీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో తాండూరు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనిపిం చడం లేదా అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి ప్రశ్నిం చారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రంపల్లి రాందాస్ ఆధ్వ ర్యంలో పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడారు. పదేళ్లుగా జరగని అభివృద్ధి.. టీఆర్ఎస్ ప్రభు త్వంలో జరిగిందని తెలిపారు. తాండూరు చుట్టూ రూ.100 కోట్లతో రింగురోడ్డు, దాదాపు రూ.15 కోట్లతో నారాయణపూర్, గోనూర్, వీర్‌శెట్టిప ల్లిలో బ్రిడ్జి నిర్మాణాలు చేపడుతున్నా మని వివరించారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగు నీటికి అందిస్తోందని తెలిపారు. వికారా బాద్ జిల్లాలోనే తాండూరు నియోజకవ ర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి నట్లు మంత్రి తెలి యజేశారు. ఒక ఎమ్మె ల్యే కన్నా ఎక్కువగా గ్రామాల్లో తిరుగు తున్నానని అన్నారు. 2019లోనూ టీఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తోందని ఈ సందర్భంగా మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కొత్తగా అభ్యర్థులు వస్తుం టారు.. పోతారు.. నేను మాత్రం ఇక్కడే ఉంటానని మహేందర్‌రెడ్డి చెప్పా రు. ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోస్గి లక్ష్మమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు రవిగౌడ్, మా ర్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ శేఖర్, టీఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు శకుంతల, నాయకులు వడ్డె శ్రీను, రాంలింగారెడ్డి, రాజప్ప, సుభాన్‌రెడ్డి, మల్లప్ప, హేమం త్, రశీద్, రాంచెంద్రారెడ్డి, రాములు, పండరి, సాయిలు, బసంత్‌రావు, సంగప్ప, వెంకటయ్య, బుడ్డెల్లి సాయిలు తదితరులు ఉన్నారు.

గ్రామ కమిటీ అధ్యక్షులకు సన్మానం

టీఆర్ఎస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో గ్రామ కమిటీ అధ్యక్షులకు మంత్రి మహేందర్‌రెడ్డి సన్మానించారు. గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం కార్య కర్తలు కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

కార్యకర్తలకు గుర్తింపు ఏది?

చేతులు జోడించి వాపోయిన ఓ కార్యకర్త

తాండూరు: టీఆర్ఎస్ ప్రభుత్వంలో కిందిస్థాయి కార్యకర్త లకు గుర్తింపులేదని ఓ కార్యకర్త రెండు చేతులు జోడించి మంత్రి అవేదన వ్యక్తం చేశాడు. దీంతో మిగతా కార్యకర్తలు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టడంతో ఖంగు తినడం మంత్రి మహేందర్‌రెడ్డి వంతైంది. ఈ సంఘటన పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండలంలో శుక్రవారం జరిగిన మండల స్థాయి టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో చోటు చేసుకుంది. వివరాలు.. ముందుగా కార్యకర్తలు తమ సమ స్యలు చెప్పుకోవాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాందాస్ సూచించారు. దీంతో గోనూర్ గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి సభ వేదికపైకి వచ్చి మాట్లాడారు. టీఆర్ఎస్ మూడేళ్ల పాలనలో కిందిస్థాయి కార్యకర్తలకు తగిన గుర్తింపులేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నాడు. మండల నాయ కులు ఏరోజూ కార్యకర్తల బాగోగులను పట్టించుకున్న పాపాన పోలేదని చెప్పాడు. 30 ఏళ్లుగా మహేందర్‌రెడ్డి వెన కాల ఉన్నానని.. మండల నాయకులు పట్టించుకోవడం లేదని గోపాల్‌రెడ్డి రెండు చేతులు జోడించి వేడుకున్నాడు. తనలాంటి కార్యకర్తలు ఎంతో మంది అవేదన చెందుతు న్నారని అనడంతో.. మిగతా కార్యకర్తలు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టారు. ఈ ఘటనతో మంత్రి మహేందర్‌రెడ్డి ఖంగుతిన్నారు. అనంతరం మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లా డుతూ.. ప్రతి మూడు నెలలకు ఒకసారి కార్యకర్తల సమా వేశం నిర్వహిస్తానని చెప్పారు. కార్యకర్తల బాగోగులు పట్టించుకుంటానని చెప్పడంతో వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

టీకాలు విధిగా ఇప్పించాలి

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్

నవాబుపేట(వికారాబాద్): ప్రతి విద్యార్థికి మీజిల్స్, రూబెల్లా నివారణ టీకాలు విధిగా వేయించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివకు మార్ తెలిపారు. మండల పరిధిలోని ఎక్‌మామిడి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం వ్యాధి నిరోధక టీకాలు వేయించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ టీకాలు ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి రక్షించేందుకు ఉపయోగపడుతాయని సూచించారు. ఈ టీకాలు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు ఈ విషయంలో జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రచార అధికారి చంద్రయ్య, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి , వైద్య సిబ్బంది విమల, రాజమ్మ, ఏఎన్‌ఎంలు పుష్పలత, శ్రీలత, ఉపాధ్యాయులు మహేశ్వర్‌రెడ్డి, పుష్ప లత, సావిత్రి, రాజ్‌శేఖర్ ఉన్నారు.

మాంసంతో పాటు చేపలు తినాలి

- జిల్లాలో 94లక్షల విత్తన చేపల పంపిణీ
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి

మోమిన్‌పేట(వికారాబాద్): అన్ని కులవృత్తుల వారు లక్షాధికారులు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నందివాగు ప్రాజెక్టు వద్ద 100శాతం సబ్సిడీతో చేప పిల్లల పంపిణీపై మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులను ప్రోత్స హించి వారిని అర్థికంగా బలపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మత్స్యకారులు చెరువుల్లో చేపలను పెంచి వాటిని విక్రయించి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. మాంసా హారం కంటే చేపల్లోనే ఆధిక పోషకాలు ఉంటాయని చెప్పారు. ప్రతి మత్స్యసంఘం సభ్యులు చేపలను పట్టుకొని అమ్ముకోవాలని సూచించారు. ఎవరైనా కాంట్రాక్టరులకు అమ్మితే చర్యలు తీసుకొం టామన్నారు. జిల్లాలో 94లక్షల చేపపిల్లలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్పేంటర్ సంఘం నాయకులు బస్టాండు అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవ రావు, కలెక్టర్ దివ్య, జేసీ సురేష్ పోద్దార్, జిల్లా మత్స్యశాఖ అధికారి రజిని, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ వెంకటేశం, ఎంపీపీ నిఖితారెడ్డి తదితరులు ఉన్నారు.

రైతు ఆత్మహత్యపై సబ్‌కలెక్టర్ విచారణ

ఆదుకుంటామని మృతుడి కుటుంబానికి భరోసా

బషీరాబాద్(తాండూరు): రైతు ఆత్మహత్య ఘటనపై శుక్ర వారం తాండూరు సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా విచారణ జరిపారు. మండల పరిధిలోని ఎక్మాయి గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు శ్యామప్ప కుటుంబసభ్య లను ఆయన పరామర్శించి వివరాలు సేకరించారు. బ్యాంకు లో, బయట వ్యక్తుల వద్ద అప్పులు ఎన్ని ఉన్నాయనే విష యంపై ఆరా తీశారు. శ్యామప్ప భార్య శాంతమ్మతోపాటు తమ్ముడు శామ్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి అన్నివిధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. శ్యామప్ప పిల్లలను గురుకుల పాఠశాలల్లో చదివిస్తానని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా చెప్పారు. దీంతోపాటు ఎస్సీ కార్పొరేషన్ నుంచి సబ్సిడీ రుణం అందేలా చర్యలు తీసు కుంటామని తెలిపారు. తినడానికి ఉచితంగా బియ్యం అందిం స్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనకు ఫోన్ చేయాలని సబ్‌కలెక్టర్ తన సెల్ నంబర్‌ను శ్యామప్ప కుటుంబీకులకు ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటయ్య, ఆర్‌ఐ సహ దేవ్, వీఆర్వో రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.


శ్యామప్ప కుటుంబీకులతో మాట్లాడుతున్న సందీప్‌కుమార్ ఝా

364మంది ఉద్యోగులకు ‘ఈ-లర్నింగ్’లో శిక్షణ


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్


పాల్గొన్న అధికారులు

కలెక్టర్ దివ్య

అనంతగిరి(వికారాబాద్): ప్రతిరోజూ నిర్వర్తించే కార్యాలయ పనుల్లో నూతన విధానాలు అమలు చేయాలని కలెక్టర్ దివ్య సిబ్బందికి సూచించారు. ఈమే రకు శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ‘ఈ-లర్నింగ్’ ప్రోగ్రాంలో భాగంగా అధికారులకు ఒన గూరే ప్రయోజనాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని 9వేల అధికారు లకు ఈ లర్నింగ్ ప్రోగ్రాంలో శిక్షణ ఇస్తు న్నట్లు తెలిపారు. జిల్లాలోని 364 మంది అధికారులకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంఈఓలు, హెచ్‌యంలకు విడతల వారీగా శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇందు కోసం జిల్లాలో ఈ లర్నింగ్ శిక్షకులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరిం చారు. కార్యక్రమంలో సీపీఓ, డీఈఓ, జి ల్లా ఐటీ మేనేజర్లు సభ్యులుగా ఉం టారని తెలిపారు.అనంతరం మర్రి చెన్న రెడ్డి మానవ వనరుల అభివృద్ధి డిప్యూటీ డైరెక్టర్ జనరల్.. సేతి మాట్లాడుతూ.. అధికారులంతా 60 రోజులలోపు ఈ కార్యక్రమం పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ సంధ్యారాణి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తులు

26 చివరి తేదీ

సాక్షి, వికారాబాద్:వచ్చేనెల 5న నిర్వహించే ఉపాధ్యా య దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపా ధ్యాయుల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి దీపిక శుక్రవారం ఓ ప్రకటనలో తెలి పారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచే స్తున్న ఉపాధ్యాయుల నుంచి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తు ఫారాలను మండల విద్యాధికారి (ఎంఈఓ) కార్యాలయం నుంచి తీసుకోవచ్చన్నారు. ఉపాధ్యాయు లు తమ ప్రతిపాదనలను సంబంధిత మండల విద్యా ధికారి, ఉన్నత పాఠశాలలకు సంబంధించి ప్రదానోపా ధ్యాయుల ధృవీకరణతో అందజేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా డీఈఓ స్పష్టంచేశారు. ఈనెల 26 సాయంత్రంలోపు జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని డీఈఓ సూచించారు.

ఆదుకుంటే పునర్జన్మ

- కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం యువకుడి పోరాటం
- రెండేళ్లుగా డయాలసిస్‌తో జీవితం దుర్భరం
- రెక్కాడితే గానీ డొక్కాడని జీవనం
- దాతల కోసం ఎదురుచూపులు



భార్య, పాపతో పాండురంగం



కూర్చున్న చోటే జిరాక్స్ కాపీలను తీస్తున్న పాండురంగం

అల్సర్ నివారణకు మందు వాడితే వాటి దుష్ప్రభావంతో రెండు కిడ్నీలు దెబ్బతిన్న యువకుడి దీనగాథ ఇది. కిడ్నీ మార్పిడికి అవకాశం వచ్చినా శస్త్ర చికిత్స చేయించకోలేని పరిస్థితి. రెక్కాడితే గానీ డొక్కాడని జీవితానికి రూ.5 లక్షలు చెల్లించడం తలకు మించిన భారం. ఇప్పటికే మందుల కోసం వచ్చే ఆదాయం ఖర్చు చేస్తుండగా శస్త్రచికిత్సకు అంతమొత్తం భరించే స్థోమత లేని ఓ కుటుంబం కథనం. దాతలు సహకరిస్తే అతడికి పునర్జన్మ లభించే అవకాశం ఉంది.

- యాలాల (తాండూరు)

యాలాలకు చెందిన సంగి కిష్టయ్య, నర్సమ్మ దంపతులకు మూడో కుమారుడు పాండురంగం (30). ఇతడికి భార్య, ఒక కుమార్తె ఉంది. యాలాల మండల పరిషత్ కార్యాలయం ఎదుట జిరాక్స్ దుకాణంతో పాటు టీస్టాల్ పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. రెండేళ్ల కిందట అల్సర్ సోకింది. దీని నివారణకు ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడాడు. వాటి దుష్ప్రభావంతో కిడ్నీల పరిమాణం తగ్గి క్రమంగా రెండు కిడ్నీలు దెబ్బతిన్నాయి. దీంతో అధిక బరువుగల పనులు చేయలేడు. లేచి నిలబడ లేని పరిస్థితి.

రెండుసార్లు కిడ్నీ మార్పిడి మిస్

ఆర్థిక పరిస్థితికి బాగాలేక రెండుసార్లు కిడ్నీ మార్పిడికి అవకాశం వచ్చినా చేసుకోలేకపోయాడు. కిడ్నీ మార్పిడికి రూ.5 లక్షలు ఖర్చవుతాయి. జీవన్‌దాన్‌లో పేరు నమోదు చేసుకోవడంతో కిడ్నీ మార్పిడికి అవకాశం వచ్చింది. కానీ ఆర్థిక పరిస్థితి అనుకూలించకపోవడంతో వదులుకున్నాడు. ఇప్పటికే డయాలసిస్, నెలకు రూ.1,250 విలులైన నాలుగు ఇంజెక్షన్‌లు తీసుకుంటున్నాడు. ఉన్న ఎకరం పొలం అమ్మితే రూ.లక్ష కూడా రానీ పరిస్థితి. జిరాక్స్ దుకాణంతో అరకొర ఆదాయం వస్తుండడంతో మందులు, రోజువారీ ఖర్చులకే సరిపోతోంది.

ఆదుకుంటున్న 'ఆరోగ్యశ్రీ'

కిడ్నీలు ఫెయిలవడంతో ప్రతినెలా డయాలసిస్ అత్యవసరం. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన 'ఆరోగ్యశ్రీ'తో అతడికి కొంతమేర ఉపశమనం లభిస్తోంది. ఆరోగ్యశ్రీ లేకుంటే ప్రతినెలా రూ.15,000 అదనపు భారం పడేది.

పునర్జన్మ ప్రసాదిద్దాం

అవయవదాన్‌లో పేరు నమోదు చేసుకోవడంతో కిడ్నీలు సులభంగా లభిస్తాయి. బ్రెయిన్ డెడ్, అవయవదాతల వ్యక్తుల ద్వారా కిడ్నీ మార్పిడికి అవకాశం ఉంది. కిడ్నీ మార్పిడితో ఆయనకు పునర్జన్మ లభించే అవకాశం ఉంది. దాతల కోసం ఎదురుచూస్తున్న ఆయనకు చేయీచేయీ కలిపి సహకరించి ఆయనకు పునర్జన్మను ఇద్దాం. సంప్రదించాల్సిన నంబర్: 95730 06365 బ్యాంకు ఖాతా: 62015708313, ఎస్‌బీఐ యాలాల బ్రాంచ్.



60 ఇయర్స్ ఇండస్ట్రీ

ఆదర్శ్ డ్రెస్ ప్యాలెస్

సాక్షి, సిటీబ్యూరో: నాట్యం.. నాటకం వంటి సాంస్కృతిక ప్రదర్శ అద్భుతంగా పండాలంటే సరైన డస్సులు.. మేకప్ సామగ్రి ఉండాల్సిందే. ఇలాంటి సామగ్రి లేనందుకే తనకిష్టమైన నాటకం ఆగిపోయిందని భావించిన ఓ వ్యక్తి ఆహార్యానికి సంబంధించిన షాపునే తెరిచాడు. అదిప్పుడు అంతర్జాతీయ కీర్తిని అందుకుంది. ఆ వ్యక్తి తిరుమల శేషాచార్యులు.. షాపు పేరు 'ఆదర్శ డ్రెస్ ప్యాలెస్'. ఇది కాచీగూడలో ఉన్న ఈ ప్యాలెస్‌కు పెద్ద చరిత్రే ఉంది. 1954లో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం శేషాచార్యుల తనయుడు టి.ఎస్. శ్రీనివాస్ నిర్వహిస్తున్నారు. తండ్రి జ్ఞాపకంగా కొనసాగిస్తున్న ఈ సంస్థ గురించి ఆయన ఎన్నో విషయాలు వెల్లడించారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే.. లెక్చరర్‌గా పనిచేసే తిరుమల శేషాచార్యులకు నాటకాలంటే ప్రాణం. ఓసారి వికారాబాద్‌లో 'శ్రీకృష్ణ తులాభారం' నాటకం వేస్తున్నారని తెలిసి వెళ్లారు. అయితే భారీ వర్షం వల్ల నాటకానికి అవసరమైన వస్త్రాలు, ఇతర మేకప్ సామగ్రి రాలేదని నాటక ప్రదర్శన నిలిపివేసినట్టు తెలిసింది. దీంతో ఆయన ఈ సమస్యకు పరిష్కారం చూపాలని మద్రాసు వెళ్లి కొన్ని రకాల నాటకాలకు అవసరమయ్యే వస్త్రాలను అలంకరణ సామగ్రిని సిటీకి తీసుకొచ్చారు. కాచిగూడలో అప్పటికే స్థాపించిన ఆదర్శ నాట్య కళాపరిషత్‌కు అనుబంధంగా 1954లో 'ఆదర్శ డ్రెస్ ప్యాలెస్'ను ప్రారంభించారు. అప్పటి నుంచి హైదరాబాద్ సహా తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ నాటకాలు చేసినా వస్త్రాలు మాత్రం ఇక్కడి నుంచే వెళ్లేవి.

మహాభారతం నుంచి మొదలు..

నిజాం హయాంలో తెలుగు నాటకాలకు ప్రోత్సాహం చాలా తక్కువ. అప్పట్లో ఇక్కడ నాటకాలు వేయాలంటే వస్త్రాల కోసం గుంటూరు కానీ, తమిళనాడు కానీ వెళ్లాల్సి వచ్చేది. నాన్న నాటకాలపై ప్రేమతో దీనిని స్థాపించారు. మొదట్లో మహాభారతానికి సంబంధించిన నాటకాలకు కావలసిన వస్త్రాలు, ఆభరణాలు, మేకప్ కిట్‌లు పెట్టారు. ఆపై దేశంలోని అన్ని శాస్త్రీయ నృత్యాలకు వస్త్ర, అలంకరణ సామగ్రిని అందుబాటులోకి తెచ్చారు. ఆయన 2005లో కన్నుమూసే వరకు నడిపించారు. దుబాయ్‌లో జిల్లెట్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేసే నేను ఇప్పుడు నిర్వహణ బాధ్యతలు తీసుకున్నా.

ఆన్‌లైన్‌లో ఆర్డర్...

ప్రస్తుతం ఆదర్శ డ్రస్ ప్యాలెస్‌కి వచ్చే ఆర్డర్లలో చాలా వరకు విదేశాల నుంచి పక్క రాష్ట్రాల నుంచి వస్తున్నాయి. ఈ మధ్య అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, స్వీడన్, న్యూజిలాండ్, క్విన్స్‌లాండ్ నుంచి విపరీతంగా ఆర్డర్స్ వస్తున్నాయి. మార్కెంటింగ్ నైపుణ్యం లేకుంటే ఎంతటి సంస్థయినా మూతపడాల్సిందే. అందుకే నేను ఆన్‌లైన్‌ని నమ్ముకున్నాను. www.adarshadresspalace.com లో మా ప్యాలెస్ సమాచారం అంతా ఉంటుంది. ఇరవై ఏళ్ల కిందట శేషాచార్యుల హయాంలో ఈ ప్యాలెస్‌కి కాంతారావు, మంజుభార్గవి వంటి స్టార్లు వచ్చి స్వయంగా వస్త్రాలను, మేకప్ సామగ్రిని ఎంపిక చేసుకునేవారు. ఇటీవల గవర్నర్ నరసింహన్ తన మనుమరాళ్ల కోసం ఇక్కడ డ్రెస్ కొన్నారు. భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ, మోహినీయాట్టం, కథక్.. ఏ నాట్య ప్రక్రియకైనా కావాల్సినవి ఇక్కడ ఉంటాయి. కొత్తగా ఏమన్నా అవసరముంటే ఆర్డర్ ఇచ్చిన 24 గంటల్లో తయారు చేసి ఇస్తాం.



నచ్చిన డ్రెస్‌లు దొరుకుతాయి

నగరంలో నృత్య డ్రెస్‌లు, అభరణాల దుకాణాలు చాలా ఉన్నా.. అక్కడ మాత్రం ప్రత్యేకంగా ఉంటాయి. ఏది కావాలన్నా సిద్ధం చేస్తారు. ఈ సౌకర్యం సిటీలో ఎక్కడా లేదు. అమెరికాలోని చాలా మందిమి ఇదే షాప్‌లో కొనుగోలు చేస్తాం. భరతనాట్యం నృత్య సమగ్రి కోసం వచ్చా.

– గోపరాజు భాను, మేరీల్యాండ్, యూఎస్‌ఏ



ఏ టూ జెడ్ ఇక్కడే..

నాలుగేళ్ల నుంచి నృత్యం నేర్చుకొంటున్నా. మా గ్రూప్‌కు కావాల్సిన డ్రెస్‌లు కోసం ఇక్కడికి వచ్చా. నృత్యానికి సంబంధించిన డ్రెస్సులు, జ్యూయలరీ అన్నీ ఆదర్శలో దొరుకుతాయి.

– రాధ, జర్మన్ టౌన్, అమెరికా



పెద్దేముల్ : ఇందూరు మార్గంలో బస్సుపై విద్యార్థుల ప్రయాస

రోడ్డు ప్రతీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానని చెబుతున్న రవాణా మంత్రి తన జిల్లాలోనే ఆర్టీసీ బస్సులు సక్రమంగా నడవడం లేదు. ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించకుండా సేవలు కొనసాగుతుండడంతో ప్రజా రవాణా ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. రద్దీ సమయాల్లో బస్సులు తక్కువ సంఖ్యలో ఉంటుండడంతో బస్సు టాపులపై, ఫుట్‌బోర్డుపై నిలబడి ప్రమాదకర ప్రయాణాలు చేస్తున్నారు. ఇవన్నీ భరించలేక ప్రజలు ప్రైవేటు వాహనాలు ఆశ్రయిస్తున్నారు. ఈ విధంగా ప్రజారవాణా ఉంటే ఇక ఆర్టీసీ నష్టాల్లో ఉండక లాభాల్లో ఎలా ఉంటుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు వేస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. – సాక్షి, నెట్‌వర్క్



బొంరాస్‌పేట: రేగడిమైలారం వద్ద బస్‌టాప్ పైకి ఎక్కుతున్న విద్యార్థులు

సర్కస్ ఫీట్లు

- ఆర్టీసీ బస్సుల కోసం ప్రజల పాట్లు
- నెరవేరని 'రోడ్డు ఉన్న ప్రతీ ఊరుకు బస్సు'
- రవాణా శాఖ మంత్రి జిల్లాలోనే ఆర్టీసీ సేవలు మృగ్యం
- రద్దీ సమయాల్లో విద్యార్థుల కష్టాలు
- టాపులు, ఫుట్‌బోర్డులపై ప్రమాదకర ప్రమాణం
- ప్రైవేటు వాహనాల వైపు ప్రజల చూపు

మంత్రి నియోజకవర్గంలో..

తాండూరు నియోజకవర్గంలోని 90 గ్రామ పంచాయతీలకు కేవలం 40 బస్సులు మాత్రమే ఉన్నాయి. మంత్రి మహేందర్‌రెడ్డి నియోజకవర్గంలో ప్రయాణికులు విద్యార్థులు ఆర్టీసీ బస్సుల టాప్‌పై ఎక్కి వస్తున్నారు. ఉదయం, సాయంత్రం విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాండూరు మండలంలోని ఉద్దాండపూర్, జినుగుర్తి గ్రామాలు కర్నాటక సరిహద్దులో ఉన్నాయి. ఈ గ్రామాలకు బస్సులు సక్రమంగా రావడం లేదు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. బస్సులు సమయానికి రాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– తాండూరు/ తాండూరు రూరల్



తాండూరులో బస్సుటాపుపై ప్రజల ప్రమాదకర ప్రయాణం

సరిహద్దు ప్రాంతాల్లో కానరాని ఆర్టీసీ బస్సు

జిల్లా సరిహద్దులోని గ్రామాలలో ప్రజారవాణా మెరుగుపడలేదు. రోడ్డు సౌకర్యం సరిగ్గా లేని రూట్‌లలో ఆర్టీసీ బస్సులు నడుపకపోవడంతో ప్రైవేటు వాహనాలు మాత్రం రయ్‌న దూసుకుపోతున్నాయి. బషీరాబాద్ మండలంలోని క్యాద్గిర, గంగ్వార్, కంసాన్‌పల్లి, ఎక్మాయి, ఇందర్‌చెడ్, దామర్‌చెడ్, కొత్లాపూర్, మంతట్టి, బాద్లాపూర్, గొట్టికకలాన్, నవల్గ పంచాయతీ పరిధిలోని తండాలు, గ్రామాలకు ప్రైవేటు వాహనాల హవే నడుస్తోంది.

– బషీరాబాద్ (తాండూరు)



తాండూరు రూరల్: ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల కోసం నిరీక్షణ

ప్రమాదపుటంచున ప్రయాణం

కొడంగల్ మండలంలో ఆర్టీసీ బస్సుల కోసం విద్యార్థులు సర్కస్ ఫీట్లు చేయాల్సిందే. రుద్రారం, అంగడిరాయిచూర్, టేకుల్‌కోడ్, అన్నారం, నాగారం తదితర గ్రామాల నుంచి కొడంగల్‌కు వెళ్లే బస్సులు కిక్కిరిసి ఉంటాయి. గుండ్లకుంట, చిట్లపల్లి, సంఘాయిపల్లి తదితర గ్రా మాల విద్యార్థులు ఆటోల్లో ప్రయాణాలు చేస్తున్నారు.

– కొడంగల్ రూరల్




కొడంగల్ రూరల్: సంఘాయిపల్లిలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్న ఆటో





వికారాబాద్ అర్బన్ / అనంతగిరి: ఎంటీఆర్‌పీ చౌరస్తాలో శంకర్‌పల్లి వైపు ఫుట్‌బోర్డు ప్రయాణం, వికారాబాద్ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

జినుగుర్తికి ప్రత్యేక బస్సు వేయాలి



మేజర్ గ్రామ పంచాయతీ అయిన జినుగుర్తి నుంచి రోజూ తాండూరుకు వస్తూపోతుంటాం. జినుగుర్తి గ్రామానికి ప్రత్యేకంగా బస్సు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. బస్సులు వేళకు రాక కళాశాలకు ఆలస్యంగా వెళ్తున్నాం.

– నవీన్, ఇంటర్, జినుగుర్తి, తాండూరు రూరల్

బస్సుల కోసం ఆందోళన

కందనెల్లి– ఇందూరు చౌరస్తాలో బస్సులు వేళకు వేయాలని ఇటీవల పలు గ్రామాల విద్యార్థులు ధర్నాకు దిగిన పరిస్థితి. ఇందూరు, హన్మాపూర్, గొట్లపల్లి, జైరాం తండా, ఆత్కూర్‌తండా, ఆత్కూర్, ఒంటి మామిడితండా తదితర గ్రామాలు, తండాల నుంచి ప్రజలు ఆర్టీసీ సేవలు సక్రమంగా పొందలేకపోతున్నారు.

– పెద్దేముల్ (తాండూరు)



బషీరాబాద్: ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలు

‘ఆశ’.. నిరాశ

- మూడు నెలలైనా అందని పెంచిన పారితోషికం
- స్పష్టత ఇవ్వడంలేదంటున్న అధికారులు
- ఆందోళనలో ఆశ వర్కర్లు



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం (ఫైల్)

దౌల్తాబాద్(కొడంగల్): రాష్ట్రంలోని ఆశ వర్కర్ల ఆనందం మూడునెలల్లోనే ఆవిరైపోయింది. పెంచిన వేతనాలు రాక నిరాశ చెందుతున్నారు. అధికారులను అడిగితే స్పష్టత ఇవ్వడంలేదని చెబుతున్నారు. దీంతో ఆశ వర్కర్లు తమకు పెంచిన వేతనాలు వస్తాయో రావోననే ఆందోళనలో ఉన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మరింతగా భాగస్వాములను చేసేందుకు పని చేస్తున్న ఆశ వర్కర్ల వేతనాలు రూ.6 వేలకు పెంచినట్లు ఏప్రిల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్న ఆశవర్కర్లకు నెలకు రూ.1000 నుంచి రూ.1500వరకు మాత్రమే లభిస్తుందని, వారికి కడుపునిండా అన్నం పెట్టే బాధ్యత తనదని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడంతో ఆశలు సంతోషించారు. వారి సంతోషం ముచ్చటగా మూడు నెలలు కూడా నిలువలేకపోయింది. సీఎం ప్రకటన చేసి మూడు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు పెంచిన మొత్తంలో ఒక్క నెల వేతనం కూడా అందలేదు. జిల్లాలో 650 మంది ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు. ఆరోగ్య సంబంధమైన పనులే కాకుండా ప్రభుత్వం నిర్వహించే ఇతర కార్యక్రమాల్లోనూ భాగస్వాములమవుతున్నారు. తమకు రెండు దఫాలుగా జీతాలు పెంచి న్యాయం చేస్తామని మొదటి దశలో నెలకు రూ.6వేలు అందజేసి రెండోదశలో మరోసారి పెంచి అంగన్‌వాడీ టీచర్ల స్థాయికి తీసుకొస్తామని సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. మొదటి దశకే దిక్కులేదు. రెండో దశ ఎన్నాళ్ళకో అంటూ ఆశలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వేతనాల కోసం వెళ్తే బడ్జెట్ లేదంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వేతనాలు మంజూరు చేయాలి



ప్రభుత్వం పెంచి, పెండింగ్‌లోఉన్న వేతనాలను మంజూరుచేయాలి. మావి ధులను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం. రెగ్యులర్ ఏఎన్‌ఎంలకు సహకారం అందిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఆస్పత్రికి వచ్చేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూస్తున్నాం.

– శశికళ, ఆశ కార్యకర్త, నందారం

ఆందోళన చేపడతాం



ఆశవర్కర్ల వేతనాలను ప్రభుత్వం ఆర్భాటంగా రూ.6వేలకు పెంచింది. కానీ వాటిని అందజేయడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. ఇలా చేస్తే ఎలా? బడ్జెట్ కేటాయించలేదంటూ అధికారులు సమాధానం చెబుతున్నారు. ప్రతినెలా రెగ్యులర్‌గా అందేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఆందోళన చేపడతాం.

– వెంకటేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

తాండూరు నుంచే ధర్మయుద్ధం

- వైఎస్ హయాంలోనే విద్య, వైద్యం, రుణమాఫీ
- ప్రతి జిల్లాలోనూ ఇసుక మాఫియాదే హవా
- 2019లో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం
- మిషన్ భగీరథ కాంట్రాక్టర్లు ఆంధ్రోళ్లే..
- మాజీ మంత్రి డీకే అరుణ



మాట్లాడుతున్న మాజీ మంత్రి డీకే అరుణ

పెద్దేముల్(తాండూరు) : టీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రభుత్వంపై ధర్మయుద్ధం తాండూరు నియోజకవర్గం నుంచే ప్రారంభమైతుందని మాజీ మంత్రి, గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ అన్నారు. శనివారం ఆమె వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీకే అరుణ మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే విద్య, వైద్యంతో పాటు రుణ మాఫీ ప్రజలకు దక్కిందన్నారు. మూడేళ్ల టీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని విమర్శించారు. ప్రాణహిత – చేవెళ్ల, పాలమూరు – రంగారెడ్డి పేరుతో రైతులకు సాగు నీరు రాకుండా అధికార ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో ఆంధ్రా కాంట్రాక్టర్లకే పనులు ఇస్తున్నారని విమర్శించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గతంలో కేసీఆర్‌ను ఎన్నోసార్లు దూషించారని, అలాంటి వ్యక్తిని మంత్రి చేసి, సంకలో పెట్టుకున్నారని విమర్శించారు. కేబినెట్‌లో మహిళలకు మంత్రి పదవి ఇస్తే తన కూతురుకు విలువ ఉండదని గుర్తించి వారికి ఆ పదవులు రాకుండా అన్యాయం చేశారన్నారు. ఇసుక మాఫియా పేరుతో రూ. 10 వేల కోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. సిరిసిల్లలో ఇసుక మాఫియా అడ్డుకుంటే రైతులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అనంతరం చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జ్ కార్తీక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్‌లు మాట్లాడుతూ.. మహేందర్‌రెడ్డి తెలంగాణ మంత్రి కాదని.. తాండూరు ఆర్టీసీ డిపోకే మంత్రి అని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రులు మాణిక్‌రావు,చంద్రశేఖర్‌రావు హాయంలోనే తాండూరు అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విశ్వనాథంగౌడ్, నరేష్ మహరాజ్, రోహిత్ మహరాజ్, రాకేష్ మహరాజ్, ధారాసింగ్, శోభారాణి, ఉత్తమ్‌చందు, జనార్దనరెడ్డి, అప్పు, ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, లొంక నర్సింలు, విద్యాసాగర్, కుమార్, సంతోష, బందెప్ప, బాబూసింగ్, శివరాం, అంజయ్య, చందర్‌లు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి దూరం..

పెద్దేముల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి మాజీ డీసీసీబీ చైర్మన్ రుద్రారం లక్ష్మారెడ్డి పాటు అయన అనుచరగణం దూరంగా ఉన్నారు. దీంతో ఈ విషయం చర్చనీయంశంగా మారింది. గత కొన్ని రోజుల నుంచి లక్ష్మారెడ్డి తన వర్గంతో కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామాల్లో పర్యటిస్తున్నారు.

డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చంద్రయ్యగౌడ్



యాలాల(తాండూరు): డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా దౌలాపూర్ గ్రామానికి చెందిన కే.చంద్రయ్యగౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అలవాల మధుసూదన్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ ఏడాది ఉపాధ్యాయుల నియామకంలో ప్రభుత్వం చర్యలు తీసుకునేలా నిరుద్యోగులను ఏకంచేసి పోరాటం చేస్తామని తెలిపారు. జిల్లాలో డీఎస్సీ అభ్యర్థులను ఏకం చేసి ఉద్యోగ నియామక ప్రకటనల పట్ల ఆందోళనలు, ఇతర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

గ్రామీణ డాక్ సేవక్‌లకు కోదండరాం మద్దతు



డాక్‌సేవక్‌ల సమ్మెకు మద్దతు తెలుపుతున్న కోదండరాం

తాండూరు టౌన్: మూడు రోజులుగా తమ న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ సమ్మె చేస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌లకు రాష్ట్ర జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం మద్దతు తెలిపారు. స్థానిక పోస్టాఫీసు వద్ద సమ్మె చేస్తున్న డాక్ సేవక్‌లను ఆయన శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ డాక్ సేవక్‌లకు ఎనిమిది గంటలు పని కల్పించి, వారిని సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ, మద్రాస్ కోర్టుల తీర్పు ప్రకారం పింఛన్ మంజూరుచేయాలన్నారు. సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సమ్మె చేస్తున్న డాక్ సేవక్‌లకు జేఏసీ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. కోదండరాంతో పాటు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గురిజాల రవీందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆరీఫ్, ప్రభు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, తాండూరు మండల అధ్యక్షుడు నాగపురి వేణు తదితరులకు మద్దతు తెలిపారు.

మోడల్ స్కూల్‌లో దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్: మోడల్ స్కూల్‌లో చదువుకునేందుకు ఆయా తరగతలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్స్‌పాల్ డాక్టర్ కృష్ణకుమార్ తెలిపారు. మోడల్ స్కూల్‌లో ఆయన విలేకర్లతో శుక్రవారం మాట్లాడారు. 2017–18 విద్యా సంవత్సరానికి 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు వివిధ తరగతుల్లో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 21 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కార్మిక హక్కులు కాలరాస్తున్నారు

- ట్రాన్స్‌ఫార్మర్స్ మెకానిక్‌లను పర్మినెంట్ చేయాలి
- కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలి
- సమ్మెకు సంఘీభావం తెలిపిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు

పరిగి: ట్రాన్స్‌ఫార్మర్స్ మెకానిక్‌లను వెంటనే పర్మినెంట్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్ డిమాండ్ చేశారు. తమ సమస్యను పర్మినెంట్ చేయడంతో పాటు సమస్యలు పరిష్కరించాలని ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మెరుపు సమెకు ఆయన శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని, వారికి తాము అండగా ఉండి పోరాడతామని తెలిపారు. కనీస వేతనం 18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన కేసీఆర్ కొందరినే పర్మినెంట్ చేశారని విమర్శించారు. కాంట్రాక్టర్లు కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికుల హక్కులను కాలరాస్తూ శ్రమదోపిడీ చేస్తున్నారన్నారు. కేసీఆర్ అసమర్థ పాలన కారణంగా అందరు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని మంత్రికి వినతి

కొడంగల్ రూరల్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలంటూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి బుధవారం అందజేశారు. 18 రోజులుగా సమస్యలు పరిష్కరించాలంటూ నిరసనలు తెలుపుతూ సమ్మెలో పాల్గొంటున్నట్లు వారు వివరించారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో సంస్థలో పనిచేస్తున్నా తగిన వేతనం అందించడంలేదని వాపోయారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు పంపించనున్నట్లు తెలిపారని వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నర్సింహులు, శ్రీనివాస్, రాము, హజార్, లక్ష్మణ్, మొగులప్ప తదితరులు ఉన్నారు.



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న కార్మికులు



ట్రాన్స్‌పార్మర్ల రిపేరింగ్ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న లాల్‌కృష్ణప్రసాద్

స్టిల్.. వెరీవెల్



జిల్లా ఉత్తమ ఫొటో గ్రాఫర్‌గా అవార్డు అందుకుంటూ..

ఫొటోగ్రఫీకి తగ్గని ఆదరణ

- వేలాది మందికి 'బతుకు బాట'
- నేడు ఫొటోగ్రఫీ దినోత్సవం



రవీంద్రభారతిలో శరణు బసప్ప తీసిన ఫొటో

తాండూరు: మారుతున్న కాలానికనుగుణంగా ఫొటో గ్రాఫర్లకు మంచి డిమాండ్ ఏర్పడింది. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన డిజిటల్ స్టూడియోలు నేడు గ్రామాలకు విస్తరించాయి. ఎంతో మంది నిరుద్యోగులు వీటిని ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందుతున్నారు. చాలా మంది యువకులు హాబీగా ఫొటోగ్రఫీని ప్రారంభించి.. వృత్తిగా మార్చుకున్నారు. ఫొటో స్టుడియోలకు ప్రభుత్వం రుణ సౌకర్యం కూడా కల్పిస్తుండటంతో గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు ఫొటో గ్రాఫర్లుగా రాణిస్తున్నారు. పదేళ్ల క్రితం ఫొటోలు దిగాలంటే నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. మండలానికి ఒక్క ఫొటోగ్రాఫర్ ఉండటమే ఎక్కువ. ఫొటోలు దిగిన తర్వాత కూడా వారం, పది రోజులకు చేతికందేవి. కానీ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ఆధునిక టెక్నాలజీతో క్షణాల్లో వచ్చేస్తున్నాయి. ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం..

సైకిల్‌పై వెళ్లి.. ఫొటోలు తీశా

మాది యాలాల మండలం తిమ్మాయిపల్లి గ్రామం. నాకు భార్య సంధ్యారాణి, కుతూళ్లు అర్చన (ఎంబీఏ), కీర్తన (బీటెక్), కుమారుడు అఖిలేష్ (బీటెక్) ఉన్నారు. 30 సంవత్సరాల క్రితం హైదరాబాద్ వెళ్లి ఫొటోగ్రఫీలో డిప్లొమా చేశా. అనంతరం తాండూరు పట్టణంలోని ఎస్‌బీహెచ్(ఏడీబీ) నుంచి రూ.25 వేలు రుణం తీసుకుని.. స్థానిక ఎస్‌బీ కాంప్లెక్స్‌లో మహేశ్వరి పేరుతో స్టూడియో ప్రారంభించా. అప్పట్లో రూ.5కు మూడు పాస్ ఫొటోలు ఇచ్చేవాడిని. వివాహాలు, శుభకార్యాలకు సైకిల్‌పై వెళ్లి ఫొటోలు తీసేవాడిని. ప్రోగ్రాంలలో తీసిన వీడియోలకు నా భార్య సంధ్యారాణి.. వీడియో మిక్సింగ్, డబ్బింగ్ చేసేది. నా ఎదుగుదలలో ఆమె పాత్ర ఎంతో ఉంది. 30 ఏళ్లుగా దాదాపు 25 మంది యువకులను ఫొటోగ్రాఫర్లుగా తీర్చిదిద్దా. వారిలో 8మంది సొంత స్టుడియోలు ఏర్పాటు చేసుకుని స్థిరపడ్డారు. జిల్లా ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా ఎంపికై అవార్డు అందుకున్నా. 1988 ఆగస్టు 19వ తేదీనే తాండూరులో మహేశ్వరి ఫోటో స్టూడియో ప్రారంభించా. అదృష్టవశాత్తు ఇదే రోజును ఫొటోగ్రఫీ దినోత్సవంగా ప్రకటించడం చాలా సంతోషాన్నిచ్చింది. నా తల్లిదండ్రులు ఈశ్వరమ్మ, శంకరప్పల పేరుమీద ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.

35 ఏళ్లుగా కొనసాగుతున్నా

35 ఏళ్లుగా ఫొటోగ్రాఫర్‌గా కొనసాగుతున్నా. బ్లాక్ అండ్ వైట్ కెమెరాలతో ప్రారంభమైన నా ప్రస్థానం.. ఆధునిక కెమెరాల వరకూ కొనసాగుతోంది. 30 ఏళ్ల క్రితం గ్రామాల్లో తిరుగుతూ ఫొటోలు తీసేవాన్ని. వారం రోజుల తర్వాత ఫొటోలు ఇచ్చేది. ఇప్పుడు అలా కాదు. తీసిన రెండు నిమిషాల్లో ఫొటోలు ఇచ్చేస్తున్నాం. నాతో పాటు నా ఇద్దరు కొడుకులు (నాచికేతన్‌తురే, వివేక్‌తురే) ఫొటో గ్రఫీ కోర్సు పూర్తిచేశారు. ప్రస్తుతం వాళ్లు హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు.

– నాగేందర్, ఫొటోగ్రాఫర్, బషీరాబాద్

ప్రముఖులకు సత్కారం



తాడూరు శ్రీనివాస్‌కు మట్టి వినాయకుడిని అందజేస్తున్న వెంకట్

ధారూరు(వికారాబాద్): శాలివాహన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. వెనకబడిన తరగతుల(ఎంబీసీ) రాష్ట్ర చైర్మన్ తాడూరి శ్రీనివాస్, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి జోగు రామన్న, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దర్పల్లి రామయ్యను సన్మానించారు. మట్టితో తయారు చేసిన వినాయకుడి ప్రతిమలను అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి, సంఘం జర్నలిస్ట్ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుమ్మరి వెంకట్, తాండూరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంజయ్య, రఘు, సభ్యులు నర్సింహులు, వెంకటయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విధిగా టీకాలు వేయించండి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మనోహర్



కేజీబీవీలో క్యాంపును పరిశీలిస్తున్న డాక్టర్ మనోహర్

బంట్వారం(వికారాబాద్): చిన్నారులకు విధిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మనోహర్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో ఏర్పాటు చేసిన మిజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీ శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థులకు చేపట్టిన వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ద్వారా దేశ వ్యాప్తంగా దశల వారీగా బిజిల్స్, రుబెల్లా ప్రోగ్రాం కొనసాగుతోందని తెలిపారు. ఐదు వారాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రప్ప, సీహెచ్‌ఓ నర్సింగ్‌రావ్, హెల్త్ ఎడ్యూకేటర్ శ్రీనివాస్, ఎంపీహెచ్‌ఓ మురళి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు చర్యలు



మాట్లాడుతున్న మలేరియా నివారణ అధికారి గంగప్ప

బషీరాబాద్(తాండూరు): జిల్లాలో మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మలేరియా నివారణ జిల్లా అధికారి గంగప్ప తెలిపారు. బషీరాబాద్, నవల్గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలోని బషీరాబాద్, జినుగుర్తి, అంగడిరైచూర్, బొంరాస్‌పేట మండలాల్లో మలేరియ, డెంగీ కేసులు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు 15 వరకు జిల్లాలో 8 మలేరియా, 3 డెంగీ కేసులు మాత్రమే నమోదైనట్లు స్పష్టంచేశారు. దోమల నివారణకు ప్రతీ శుక్రవారం గ్రామాల్లో డ్రైడే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జూన్‌ను మలేరియా వ్యతిరేక నెలగా, జులైని డెంగీ నివారణ మాసాలుగా ప్రకటించి.. వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి అరవింద్‌కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు

బహుజనుల ఐక్యతకు పాపన్నగౌడ్ కృషి

అనంతగిరి(వికారాబాద్): బడుగులకు రాజ్యాధికారం రావాలనే సంకల్పంతో సర్వాయి పాపన్నగౌడ్ 17వ శతాబ్ధంలోనే బహుజనులను ఏకం చేశారని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు డీ.మల్లికార్జున్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈమేరకు వికారాబాద్‌లోని బీజేఆర్ చౌరస్తాలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులను ఏకం చేసి ఢిల్లీ సుల్తాన్‌లను ఎదిరించి సువిశాలమైన దక్కన్ ప్రాంతాన్ని జయించి గోల్కొండ కోటను జయించిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఆయన సేవలను కొనియాడారు. ఆ వీరున్ని స్ఫూర్తిగా తీసుకుని బలహీన వర్గాలు ఐక్యంగా ఉండాలన్నారు. పదుల సంఖ్యలో కోటలను నిర్మించి దాదాపు 30 సంవత్సరాలు రాజ్యమేలిన సర్దార్ పాపన్న గౌడ్ చరిత్రను విద్యార్థుల పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం జయంతి ఉత్సవాలను నిర్వహించాలన్నారు. వికారా బాద్‌లో పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా, మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్, , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండుగౌడ్, , సంఘం ప్రతినిధులు రమేష్‌గౌడ్, క్రిష్ణాగౌడ్, అనంతరాములు గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, బుచ్చిబాబు గౌడ్, సత్యనారాయణగౌడ్, అడ్వకేట్ రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

మోమిన్‌పేట(వికారాబాద్): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని కోరుతూ టీసీపీఎస్‌ఈఏ జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ మంత్రి మహేందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని నందివాగు ప్రాజెక్టు వద్ద మత్స్యకారులకు చేప ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరైన మంత్రిని కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2004 సెప్టెంబరు 1 తర్వాత నియామకమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అప్పటి ప్రభుత్వం సీపీఎస్‌ను అమల్లోకి తెచ్చిందన్నారు. దీనివల్ల ఎంతో మందికి అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సమన్వయంతోనే సరైన ఫలితాలు

- హరిత లక్ష్యం కోసం సమష్టిగా సాగాలి
- జాయింట్ కలెక్టర్ సురేష్‌పొద్దార్
- మోమిన్‌పేటలో అధికారులతో సమీక్ష
- ప్రతీ గ్రామంలో 5వేల సీడ్ బాల్స్ విసరాలని ఆదేశం

మోమిన్‌పేట(వికారాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సురేష్‌పొద్దార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలకు కేటాయించిన నోడల్, క్షేత్ర స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే లక్ష్యం చేరుకోలేమన్నారు. మండల, క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులు సమన్వయంతో సాగినప్పుడే సరైన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నోడల్ అధికారులు హరితహారం తీవ్రతను గుర్తించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. గ్రామ, మండల యూనిట్లుగా నిర్దేశించిన టార్గెట్‌ను పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల్లో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ ఇంటి ఎదుట పండ్ల మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గ్రామానికి 5వేల చొప్పున సీడ్ బాల్స్ విసరాలని చెప్పారు. ఎట్టి పరిస్థితిలోనూ లక్ష్యాన్ని పూర్తి చేసేలా పనులు చేయాలని స్పష్టంచేశారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో అన్ని శాఖలు కలిసి ఇచ్చిన ఇండెంట్ ప్రకారం మొక్కలు నాటాలని సూచించారు. అన్ని పంచాయతీల్లో వంద శాతం మరుగుదొడ్లు నిర్మించాలని చెప్పారు. ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండేలా చూడాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులు, సిబ్బందిపై ఉందని తెలిపారు. మరుగుదొడ్లు నిర్మించుకున్నవారు వాటిని వినియోగించుకునేలా చూడాలని చెప్పారు. ఒక వేళ ఉపయోగించకపోతే వెంటనే అధికారులకు చెప్పి అవగాహన కల్పించాలని తెలిపారు. పన్నుల వసూలును నిర్లక్ష్యం చేయొద్దని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శైలజారెడ్డి, తహసీల్దార్ షాహిదాబేగం, ఈఓపీఆర్‌డీ లక్ష్మి, ఎంఈఓ శంకర్, ఏపీఓ అంజిరెడ్డి, ఐకేపీ ఏపీఎం అనంద్, పీఆర్ ఏఈఈ ప్రణిత్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ అర్జున్, ఏఈఓ వెంకటరమణి, ఆయా శాఖల ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ సురేష్‌పొద్దార్

వెండితెర



ఫిదా: సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30
గౌతమ్‌నంద: శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
వాసుకీ: చంద్ర (తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00

నడిరోడ్డులో శిలాఫలకం



వికారాబాద్ అర్బన్: పట్టణంలోని రాజీవ్ గృహ కల్పలో నడిరోడ్డులో శిలాఫలకం ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గృహకల్పలోని నాలుగో వీధిలో సుమారు 40 కుటుంబాలు నివాసిస్తుంటాయి. రాత్రి పూట వాహనదారులు వేగంగా వచ్చి ఈ శిలాఫలకానికి ఢీకొని గాయపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కాలనీకి కొత్తగా వాహనాలపై వచ్చే వారు ప్రమాదాలకు గురవుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శిలాఫలకాన్ని నడిరోడ్డులో నుంచి తొలగించి పక్కన ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

Zone Guide

నేటి నుంచి గ్రామ కమిటీల ఎంపిక

ధారూరు: శనివారం నుంచి మండలంలోని 25 పంచాయతీల్లో గ్రామ కమిటీలను ఎంపిక చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం రాళ్లచిట్టంపల్లి, మున్నూరుసోమారం, కాచారం, ధర్మాపూర్, కొండాపూర్‌కలాన్, నర్సాపూర్, గడ్డమీది గంగారం గ్రామాల్లో ఈ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొంటారని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

మూడో రోజుకు జీడీఎస్‌ల సమ్మె



సమ్మెలో పాల్గొన్న జీడీఎస్‌లు

మోమిన్‌పేట: గ్రామీణ డాక్ సర్వీస్ జీడీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడో రోజుకు చేరిన సమ్మెలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల వలే తమకూ 8గంటల పని కల్పించి, సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ జీతంతో జీడీఎస్‌లు ఎక్కువ పని చేస్తున్నారన్నారు. టార్గెట్ల పేరుతో బలవంతం చేయడం, వేధించడం ఆపేయాలని కోరారు. ఢిల్లీ, మద్రాస్ క్యాట్‌బెంచ్ ఇచ్చిన తీర్పు ప్రకారం జీడీఎస్‌లకు పింఛన్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడీఎస్‌లు మొగులయ్య, బస్వరాజు, సతీష్, అనిల్ కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

సమగ్ర సమాచారంతో రావాలి

- అధికారులపై ఆగ్రహం ఎంపీపీ భాగ్యలక్ష్మి
- పలు సమస్యలను సభ దృష్టికి తెచ్చిన సర్పంచ్‌లు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి



సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు

అనంతగిరి: అధికారులు సమావేశాలకు వచ్చే సమయంలో సమగ్ర సమాచారంతో రావాలని ఎంపీపీ భాగ్యలక్ష్మి అధికారులను ఆదేశించారు. వికారాబాద్ మండల సర్వసభ్య సమావేశాన్ని మండల కార్యాలయంలోని రవీంద్ర మంటపంలో ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పలు అంశాలపై అధికారులను నిలదీశారు. వ్యవసాయ అధికారులు మూడేళ్లుగా ఇన్సూరెన్స్ ప్రీమియం డబ్బు కట్టించుకుంటున్నారు కాని పంట నష్టం జరిగినప్పుడు ఇవ్వడంలేదని శివారెడ్డిపేట పీఏసీఎస్ చైర్మన్ కిషన్‌నాయక్ వ్యవసాయాధికారులను ప్రశ్నించారు. ఇప్పటి వరకు మండలంలోని ఎన్ని గ్రామాలకు ఇన్సూరెన్స్ డబ్బు వచ్చిందో చెప్పాలన్నారు. వ్యవసాయ నష్టాలపై పూర్తి వివరాలను సకాలంలో, సక్రమంగా ఉన్నత స్థాయి అధికారులకు పంపించాలన్నారు. ఎస్సీలు, ఎస్టీలు ఎక్కువగా ఉన్నారని విద్యుత్ శాఖ అధికారులు థర్డ్ వైర్ ఏర్పాటు చేస్తాం, బిల్లులు కట్టండని అందరివద్ద బిల్లులు వసూలు చేస్తున్నారు కాని ఇప్పటివరకు థర్డ్ వైర్ వేయలేదని కోటాలగూడెం సర్పంచ్ రాఘవన్ నాయక్ విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. శనివారం మీ గ్రామంలో విద్యుత్ అధికారులు పర్యటించి అన్ని సమస్యలు తెలుసుకుంటారని ఎంపీపీ అన్నారు. ఎర్రవల్లిలో తారు, కంకర రోడ్డును బీటీగా మార్చడానికి పనులు చేస్తుంటే అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని సర్పంచ్ జాఫర్ తెలిపారు. గొట్టిముక్కులలో ఇంగ్లిష్ మీడియం ప్రారంభిస్తామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదని ఎంపీటీసీ సభ్యురాలు మంజుల, సర్పంచ్ అరుణ ఎంఈఓ దృష్టికి తెచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు సభ్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముత్తాహర్ షరీఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, తహసీల్దార్ చిన్నప్పలనాయుడు, ఎంపీడీఓ సత్తయ్య, పంచాయతీరాజ్ డీఈ రాజమోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకట్రామనాయక్, ఈఓఆర్‌డీ అమృత, ఎంఈఓ బాబుసింగ్, వైస్ ఎంపీపీ అనంతయ్య, కోఆప్షన్ సభ్యుడు నసీరొద్దీన్, ఫారెస్టు సెక్షన్ అధికారి తాజొద్దీన్, వెటర్నరీ డాక్టర్ యామిని, ఏపీఓ సుధాకర్, ఏఈఓ పావని, సర్పంచ్‌లు గౌసోద్దీన్, సుభాన్‌రెడ్డి, నర్సింలు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



మున్నయ్య
14వ ఆర్థిక సంఘం నిధులు
ఈఓఆర్‌డీ, ధారూరు

ప్రశ్న: 14వ ఆర్థిక సంఘం ద్వారా మండలానికి ఎన్ని నిధులు మంజూరయ్యాయి?
జవాబు: 2017–18 సంవత్సరానికిగాను రూ.1,61,58,770లు మంజూరయ్యాయి.
ప్రశ్న: ఒక్కో పంచాయతీకి ఎన్ని నిధులు కేటాయించారు?
జవాబు: అల్లీపూర్ పంచాయతీకి రూ.4,35,099లు, అంతారానికి రూ.5,21,831లు, చింతకుంటకు రూ.4,14,946లు, ధారూరుకు రూ.16,19,476లు, స్టేషన్‌ధారూరుకు రూ.5,50,262లు, దోర్నాల్‌కు రూ.6,38,433లు, ఎబ్బనూర్‌కు రూ.4,28,261లు, గడ్డమీది గంగారంకు రూ.3,06,261లు, గట్టెపల్లికి రూ.7,26,965లు, గోదంగూడకు రూ. 3,35,411లు, గురుదోట్లకు రూ.9,33,178లు, హరిదాస్‌పల్లికి రూ.3,11,659లు, కేరెళ్లికి రూ.10,74,612లు, కొండాపూర్‌కలాన్‌కు రూ. 4,30,781లు, కుక్కిందకు రూ.7,56,475లు, మైలారానికి రూ.4,24,663లు, మోమిన్‌కలాన్‌కు రూ. 7,84,186లు, మున్నూరుసోమారానికి రూ.7,74,829లు, నాగారానికి రూ.8,94,671లు, నాగసమందర్‌కు రూ.15,23,387లు, రాళ్లచిట్టంపల్లికి రూ.4,36,539లు, రుద్రారానికి రూ.2,99,063లు, సర్పన్‌పల్లికి రూ.3,62,043లు, తరిగోపులకు రూ.8,39,248లు, జైదుపల్లి పంచాయతీకి రూ.3,36,491లు మంజూరయ్యాయి.
ప్రశ్న: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద ఏమైనా నిధులు వచ్చాయా?
జవాబు: ఎస్టీ సబ్‌ప్లాన్ కింద గురుదోట్ల పంచాయతీకి రూ.6,46,880లు, మైలారం జీపీకి రూ.5,15,737లు, ఎస్సీ సబ్ ప్లాన్ కింద జైదుపల్లి జీపీకి రూ.8.26లక్షలు, అల్లీపూర్ జీపీకి రూ.9.87 లక్షలు మంజూరయ్యాయి.
ప్రశ్న: రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా ఏమైన నిధులు వచ్చాయా?
జవాబు: రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా మండలానికి రూ.18,14,044లు మంజూరయ్యాయి. – ధారూరు:

1500 మందికి దంత వైద్య పరీక్షలు



బంట్వారం: డాక్టర్ అనంత్‌రెడ్డి జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ కేజీబీవీ, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 1500 మంది విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు సృజన్‌కుమార్, గిరీష విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోజుకు రెండుసార్లు క్రమం తప్పకుండా దంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. ఉచితంగా పేస్టు, బ్రష్‌లను పంపిణీ చేశారు. అనంతరం దంతాలకు సంబంధించిన వీడియోను తెరపై చూపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, నాయకులు రామిరెడ్డి, సిద్ధిరాములుస్వామి, ఎంఈఓ చంద్రప్ప, కేజీబీవీ ఎస్‌ఓ దీపిక, దంత వైద్యులు సౌజన్య, దినేష్, ఆదిత్య సందీప్, రాఘవేంద్ర, సుధీర్, విజ్ఞాన్, వేణు, ఎస్‌ఎంసీ చైర్మన్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విత్తన బంతుల తయారీపై దృష్టి పెట్టాలి



విత్తన బంతులను వేస్తున్న విద్యార్థులు, అధికారులు

బంట్వారం: హరితహారంలో భాగంగా విత్తన బంతులపై దృష్టి పెట్టాలని ఓఎస్‌డీ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు లేకపోవడంతో మొక్కలు నాటేందుకు ఆటంకం కలుగుతోందన్నారు. అయినప్పటికీ అడవుల్లో విత్తన బంతులు విసిరేయాలన్నారు. దాదాపు 20 రకాలు విత్తనాలను పాఠశాలల్లో విద్యార్థులకు ఇచ్చి విత్తన బంతులు తయారు చేయించాలన్నారు. అనంతరం అధికారుల బృందం కొల్లం అడవికి వెళ్లి విత్తన బంతులను విసిరేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుజాత, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ జరణప్ప, ఈఓపీఆర్‌డీ లక్ష్మీనారాయణ, ఆయా శాఖల అధికారులు, వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?

ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

జనరల్ స్టడీస్
జీకే & కరెంట్ అఫైర్స్
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లోవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమ్‌నాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్
16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ – రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేడ్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

వికారాబాద్ | శనివారం | ఆగస్టు | 19 | 2017 సాక్షి

The synonym of Evidence is:

K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉప గ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది


గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి





ఉచితం
హోండా 2 వీలర్
రూ.69,999*
ఫర్నీచర్ కొనుగోలుపై
భారీ డిమాండ్ కారణంగా
పొడిగించబడింది
అమ్మకం ఆగస్టు 20 వరకు
పొడిగించబడింది
AUG 11-15
5 DAYS SALE
Upto 80% off*
ఉచితం
రూ.19,999*
ఫర్నీచర్ కొనుగోలుపై
లియోనియా రిసార్ట్‌లో
2 రాత్రులు 3 రోజులు బస
చెల్లించండి ₹1
డౌన్ పేమెంట్
ఫర్నీచర్ ఇంటికి
తీసుకువెళ్ళండి మిగిలినది
24 EMIలలో చెల్లించండి
బోడుప్పల్
షోరూం ఇప్పుడు
ప్రారంభమయింది
డ్రీమ్‌హోమ్ ప్యాకేజ్ : (21 పీస్‌ల సెట్) బాటమ్ డ్రా స్టోరేజ్‌తో కాట్ + సోఫా 3+2+ 4 కుర్చీలతో డైనింగ్ టేబుల్ + షూ ర్యాక్ + సెంటర్ టేబుల్ + డ్రెస్సింగ్ మిర్రర్ +3 పీస్‌ల కిచెన్ సెట్ + 6 పీస్‌ల బెడ్ షీట్ సెట్ + ఉచితం హోండా 2 వీలర్
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
HOT BUY
EMI ₹3,340
MRP ₹ 1,52,998
5 రోజుల ధర
₹69,999
బెవర్లి సోఫా : 3 సీటర్ + 2 సీటర్ + దివాన్ + 1 పఫ్ఫీ + సైడ్ టేబుల్ (9 సీటర్) + ఉచితం సెంటర్ టేబుల్
ఉచితం సెంటర్ టేబుల్ మరియు సైడ్ టేబుల్ రూ. 9,000 విలువ గలది
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
MRP ₹ 69,998
5 రోజుల ధర
₹29,999 EMI ₹1,431
వెరోనా సోఫా : రిక్లైనర్ సోఫా సెట్ 3+1+1 (5 సీటర్)
ఆర్ట్ లెదర్ సోఫా 3+1+1
MRP ₹ 79,900
5 రోజుల ధర
₹39,999 EMI ₹1,908
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
మాస్కో టేక్‌వుడ్ సోఫాసెట్ : ప్రీమియం ఫ్యాబ్రిక్‌తో
EMI ₹859
3+2 (5 seater)
MRP ₹ 38,500
5 రోజుల ధర
₹17,999
3+1+1 (5 seater)
MRP ₹ 42,500
5 రోజుల ధర
₹19,999
లండన్: ఎల్ టైప్ సోఫా (7 సీటర్)
MRP ₹ 65,000
5 రోజుల ధర
₹21,999
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
EMI ₹1,050
యాంటియోక్ : సాలిడ్ ఉడెన్ డైనింగ్ టేబుల్
4 సీటర్ (2 కుర్చీలు + 1 బెంచ్)
MRP ₹ 43,500
5 రోజుల ధర
₹16,999
6 సీటర్ (4 కుర్చీలు + 1 బెంచ్)
MRP ₹ 47,500
5 రోజుల ధర
₹19,999
8 సీటర్ (3 కుర్చీలు + 1 బెంచ్ + ఆర్మ్స్‌తో 2 కుర్చీలు)
MRP ₹ 76,500
5 రోజుల ధర
₹29,999
EMI ₹810
డైసీ కాట్
గొప్ప ధర
క్వీన్ సైజ్
MRP ₹ 37,998
5 రోజుల ధర
₹16,999
కింగ్ సైజ్
MRP ₹ 41,998
5 రోజుల ధర
₹18,999
EMI ₹811
డైనింగ్ టేబుల్
4 సీటర్
MRP ₹ 30,900
5 రోజుల ధర
₹11,999
6 సీటర్
MRP ₹ 40,900
5 రోజుల ధర
₹15,999
EMI ₹572
జెస్సికా : డైనింగ్ టేబుల్
4 కుర్చీలతో
MRP ₹ 18,500
5 రోజుల ధర
₹6,999
6 కుర్చీలతో
MRP ₹ 26,500
5 రోజుల ధర
₹10,999 EMI ₹334
గాంజెల్స్ : సింగిల్ బెడ్
ఉచితం రూ. 6,000 విలువ గల పరుపు
MRP ₹ 17,995
5 రోజుల ధర
₹9,999
EMI ₹477
ప్రీమియం క్వాలిటీ వార్డ్‌రోబ్ : మెంబ్రేన్ ఫినిష్
ఎక్స్‌ట్రా లార్జ్ సైజ్
2 డోర్
MRP ₹ 32,500
5 రోజుల ధర
₹15,999
కొనండి 1 పొందండి 1 ఉచితం
4 డోర్
MRP ₹ 46,500
5 రోజుల ధర
₹26,999
EMI ₹763
షూ ర్యాక్
ఫర్న్ : 2 డోర్
MRP ₹ 3,998
5 రోజుల ధర
₹1,999
వీనస్ : 3 డోర్
MRP ₹ 5,998
5 రోజుల ధర
₹2,999
సెంటర్ టేబుల్
క్రిస్టల్
MRP ₹ 5,500
5 రోజుల ధర
₹1,999
మొనాకో
MRP ₹ 9,500
5 రోజుల ధర
₹3,999
Buy 1 Get 1 FREE
మార్చుకోండి
మీ పాత ఫర్నీచర్ 20% వరకు తగ్గింపు
ఏదైనా కాట్ కొనండి & పొందండి పరుపు ఉచితం
ఏదైనా సోఫా సెట్ కొనండి & పొందండి సెంటర్ టేబుల్ ఉచితం
ఉ. 11.00 గం. లోగా షాపింగ్ చేయండి & ఆశ్చర్యకరమైన బహుమతి పొందండి
An ISO-9001:2008 Certified Company
BANTIA
Furnitures
Affordable Lifestyles Since 1955
ఉ. 11.00 ముందుగా షాపింగ్ చేయండి మరియు పొందండి అదనంగా 20% డిస్కౌంట్ కూపన్ కోడ్‌ను ఉపయోగించండి : Special20 www.bantia.in
సికింద్రాబాద్ : ✆ 040-27841562/63/65 కొంపల్లి : ✆ 93905 88000 / 27841563 అత్తాపూర్ : ✆ 32956006 / 35957007 కూకట్‌పల్లి : ✆ 23059000/32943003
ఎ.ఎస్.రావ్ నగర్ : ✆ 27141562 / 9393130908 దిల్‌సుఖ్‌నగర్ : ✆ 24556877 / 32954004 జూబ్లీహిల్స్ : ✆ 27841563/93931 30921 బోడుప్పల్ : ✆ 29704550 / 27841562/63



కొడంగల్:మండల పరిధి చిట్లపల్లిలో ఇళ్ల మధ్య మురుగు గుంత ఉండడంతో స్థానికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. దోమలు, ఈగత బెడద పెరిగిందని చెబుతున్నారు. రోగాలు వ్యాపించే అవకాశం ఉండడంతో అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94940 18280

సమస్యల తిష్ట

- సర్కార్ పాఠశాలల్లో సదుపాయాలు కరువు
- దృష్టిసారించని అధికారులు
- ఇబ్బందుల్లో విద్యార్థులు



నిరుపయోగంగా బాలికల మూత్రశాల

కొడంగల్: నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశా లల్లో సమస్యలు తిష్టవేశాయి. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు నిత్యం ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. తాగునీటి సమస్య, మరుగుదొడ్ల లేక పోవడం, తరగతి గదులు శిథిలావస్థకు చేరుకోవడం తో ఇబ్బందులు తప్పడం లేదు. కొడంగల్ మండల పరిధిలో మొత్తం 39 ప్రాథమిక, 9 ప్రాథ మికోన్నత, 7 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా పాఠశాలల్లో విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. మండల పరిధి అప్పాయిపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశా లలో సుమారు 160 మంది విద్యార్థులు చదువు కుంటున్నారు. బాలికల కోసం మూత్రశాల కట్టించాలని ప్రభుత్వం గతేడాది రూ.70వేలు మంజూరు చేసింది. కాంట్రాక్టు పొందిన వ్యక్తి నామమాత్రంగా పనులు చేసి వదిలేశాడు. మూత్రశాలకు కనీసం తలుపులు, పైన కప్పు లేకపోవ డంతో అది నిరుపయోగంగా మారింది. ఇలాంటి దుస్థితి నియోజకవర్గంలో సర్వసాధారణంగా మారిందని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు, మరికొన్ని పాఠశాల ల్లో భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఎప్పుడు కూలుతాయోనని భయాందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని ఎరన్‌పల్లి, పాతకొడంగల్, ధర్మా పూర్, ఖాజాఅహ్మద్‌పల్లి, గుండ్లకుంట, హుస్సేన్‌పూర్, కోస్గిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుండుమాల్, ముక్తిపాడ్, సర్జఖాన్‌పేట, ముంగిమళ్ల, బోల్వోనిపల్లి, నాగసానిపల్లి, కుమ్మరికుంట తండాతోపాటు దౌల్తా బాద్‌లో దౌల్తాబాద్ ప్రాథమిక పాఠశాల, అంతారం, దేవర్‌పస్లావాద్, దేశాయిపల్లి, సుల్తాన్‌పూర్, బొంరాస్ పేటలో రేగడిమైలారం, మెట్లకుంట, అల్లిఖాన్‌పల్లి, నాస్కాన్‌పల్లి, బురాన్‌పూర్ పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరాయి. అన్ని రంగాల్లో వెనుకబడిన కొడం గల్ ప్రాంతాన్ని గతంలో మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నప్పుడు అధికారులు పట్టించుకోలేదు. కనీసం వికారా బాద్ జిల్లాలో విలీనమైన తర్వాతైనా సర్కార్ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

బాల్యవివాహాల నిర్మూలనకు అవగాహన



మాట్లాడుతున్న ఎస్‌ఐ చంద్రశేఖర్

దౌల్తాబాద్: బాల్యవివాహాలు చేసినా.. అందుకు ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని ఎస్‌ఐ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం మండ లంలోని గోకఫసల్‌వాద్ గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవర ణలో 1098 చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణకు విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. అమ్మాయిలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేసుకోవాలని సూచించారు. బాలికలు ఎక్కడైనా ఆపదలో ఉన్నా.. వారిని ఎవరైనా వేధిస్తే 1098, లేదా 100 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. బాలికలు బాగా చదువుకొని తమ కాళ్లపై తాము నిలబడాలని చెప్పారు. ఈ కార్య క్రమంలో 1098 ప్రతినిధి హన్మంతరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.,

వీఆర్‌ఓకు వీడ్కోలు

బొంరాస్‌పేట:మండల పరిధిలోని తుంకిమెట్ల వీఆర్‌ఓ రాఘవేందర్ రావు బదిలీపై వెళ్లడంతో శుక్రవారం ఆయనను గ్రామంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు సన్మానించారు. ఆయన గ్రామానికి చేసిన సేవ లను కొనియాడారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ ప్రభాకర్, వీఆర్‌ఏలు రాములు, వెంకట్రాములు, రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ చంద్రప్ర కాశ్, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, మల్లేశ్ ఉన్నారు.

కులమతాలకు అతీతంగా పండుగలు

- భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహించాలి
- అందరూ సోదరభావంతో మెలగాలి
- శాంతి కమిటీ సమావేశంలో సీఐ శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శంకర్



పాల్గొన్న నాయకులు, మతపెద్దలు

కొడంగల్ రూరల్: కులమతాలకు అతీతంగా పండుగ లు జరుపుకోవాలని సీఐ శంకర్ సూచించారు. వినాయ క ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని చెప్పారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన వివిధ పార్టీల నాయకులు, మతపెద్దలతో మాట్లాడారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు అందజే శారు. గణేష్ నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించారు. సమయపాలన పాటిస్తూ మరొకరికి ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక మంటపాల వద్ద విధిగా ఒకరూ.. లేదా ఇద్దరు ఉండాలని చెప్పారు. నిమజ్జనం కోసం ఉపయోగించే వాహనం ఖచ్చితంగా కండిషన్‌తో ఉండాలని తెలిపారు. నిమజ్జన సమయంలో మద్యం తాగరాదని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రతిఒక్కరూ పాటించాలని తెలిపారు. నియమనిబంధ నలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతిఒక్కరూ భక్తిభావంతో భగవంతుడికి సేవ చేయా లని అన్నారు.

మైక్‌సిస్టమ్‌లో భక్తిపాటలు మాత్రమే పెట్టాలని సూచించారు. అన్నివర్గాల వారు సంయమనం పాటించాలని చెప్పారు. అందరూ సోదరభావంతో మెలగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మతపెద్దలు, కొడంగల్ ఎస్‌ఐ సతీష్, దౌల్తాబాద్ ఎస్‌ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నాగుల ఎలమ్మవ్వకు ప్రత్యేక పూజలు



కార్యక్రమంలో ముద్దప్ప దేశ్‌ముఖ్

కొడంగల్ రూరల్:మండల కేంద్రంలోని తాండూరు రహదారిలో సబ్‌స్టేషన్ ఎదుట వెలిసిన నాగుల ఎల్లమ్మవ్వ తల్లికి శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా భక్తు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణిగిరి రమేష్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తదితరు లు అమ్మవారి పుట్టలో పాలు పోశారు. అనంతరం పసుపు, కుంకుమ సమర్పించారు. ఈ కార్య క్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ బాబు శ్రీనివాస్, ఏఈలు శశాంక్‌మిశ్రా, సిబ్బంది విశ్వ నాథం, దస్తప్ప, మోహన్, ఆశప్ప, ఫారూక్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బ్రాహ్మణులను ఆదుకోవాలి



బ్రాహ్మణుల్లో ఎంతోమంది పేదలు ఉన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వారి జీవనం కష్టంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం స్పందించి పేదలకు న్యాయం చేయాలి. బ్రాహ్మణులకు రుణాలు ఇచ్చి అన్నివిధాలుగా ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఉంది. అర్చకులు లేని ఆలయా ల్లో దూపదీప నైవేద్యం పథకంలో పేద బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తే బాగుంటుంది.

-కిట్టుస్వామి, కొడంగల్

త్వరగా నిర్మించండి



పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ ఆలయ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను వేగ వంతం చేయాలి. వచ్చే విద్యా సంవత్సరం లో అందుబాటులోకి తేవాలి. విద్యార్థు లకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేప ట్టాలి. అధికారులు పనులను పర్యవేక్షణ చేయాలి.

-రవీందర్, ప్రిన్సిపాల్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

టీవీవీ సెమినార్‌కు తరలిన నాయకులు



సెమినార్‌కు తరలివెళ్తున్న నాయకులు

బొంరాస్‌పేట: తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో తాండూరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన సెమినార్‌కు మండలంలోని ఆయా గ్రామాల నుంచి టీవీవీ, టీజేఏసీ జేఏసీ నాయకులు శుక్రవారం తరలివెళ్లారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం స్ఫూర్తి యాత్రను నిర్వహించేందుకు టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యే కార్యక్రమానికి తరలివెళ్తున్నట్లు సంస్థ తాలుకా అధ్యక్షుడు అంగడిరాయిచూర్ కిష్టప్ప తెలిపారు. కార్యక్రమంలో టీవీవీ నాయకులురాలు విజయలక్ష్మి, టీజేఏసీ తాలూకా ప్రధాన కార్యదర్శి గౌరారం గోపాల్, లక్ష్మీనారాయణ, పవన్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

న్యూస్ బాక్స్

నేడు చిన్ననందిగామలో విగ్రహ ప్రతిష్ఠాపన

కొడంగల్ రూరల్: మండలపరిధిలోని చిన్ననందిగామలో శనివారం ఆంజనేయస్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు మహ్మద్ యూసుఫ్, నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని, భక్తులు పాల్గొనాలని కోరారు.

నోటు పుస్తకాల పంపిణీ



నోటు పుస్తకాలు చూపిస్తున్న విద్యార్థులు

పరిగి: మండల పరిధిలోని నస్కల్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నోటుపుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కాసుల వెంకటయ్య 245 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల అభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పాండు, నాయకులు శ్రీనివాస్, ప్రవీణ్, మల్లేశ్, కృష్ణ, ఖాజా, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



'నడక' యాతన

కొడంగల్: దౌల్తాబాద్ మండలం కుదురుమళ్ల గ్రామానికి నడిచివెళ్లే దారి అధ్వానంగా తయారైంది. గ్రామంలోని బీసీ కాలనీకి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో పరిస్థితి దారుణంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలి.
ఫొటో పంపిన వారు.. శ్రీనివాస్

టీకాలు తప్పకుండా ఇప్పించాలి





విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

దౌల్తాబాద్: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల వయసున్న పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకా తప్పనిసరిగా ఇప్పించాలని ఎంపీపీ నర్సింగ్‌భాన్‌సింగ్ పేర్కొన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో రెండో రోజు నిర్వహిస్తున్న కార్యక్రమం శుక్రవారం బిచ్చాల గ్రామంలో కొనసాగింది. పాఠశాలలోని విద్యార్థులకు టీకాలు ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆశమ్మ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

కొడంగల్ రూరల్: మీజిల్స్, రుబెల్లా వ్యాధులను నివారించేందుకు 15ఏళ్లలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని అంగడిరాయిచూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు సరస్వతి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో టీకాలను వేశారు. నెలరోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో 15ఏళ్లలోపు పిల్లందరికీ టీకాలను వేయించాలని సూచించారు. ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి భూ సర్వే ముమ్మరం

కుల్కచర్ల: ప్రతి ఇంటికి సంబంధించిన భూములను సర్వే చేసి ప్రతి సర్వే నంబర్ వెబ్‌లాండ్ చేస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ శంకర్ తెలిపారు. మండల పరిధిలోని అనంతసాగర్, ఇప్పాయిపల్లి, మక్తవెంకటాపూర్ గ్రామాల్లో శుక్రవారం మూడు బృందాలు ఇంటింటి భూ సర్వే చేశారు. రైతుల భూవివరాలు ఇప్పటివరకు వెబ్‌ల్యాండ్‌లో రాకపోవడంతో ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబం వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. భూ విక్రేతలకు, కొనుగోలుదారులకు ఇద్దరి సమక్షంలో భూ సమస్యల పరిష్కారానికి సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రతి గ్రామంలో 15 రోజుల పాటు ఇంటింటి సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఇంటింటిని ప్రతి కుటుంబాన్ని క్షుణంగా పరిశీలించి సర్వే చేస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

కొనసాగుతున్న భూ సర్వే

దోమ: మండలంలోని పలు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు భూ సర్వేను చేపడుతున్నారు. మండల పరిధిలోని పాలేపల్లి, దాదాపూర్, శివారెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం వీఆర్‌ఓలు ఇంటింటికి తిరిగి రైతుల భూమి వివరాలను సేకరించారు. భూ సర్వేకు రైతులందరూ సహకరించాలని వీఆర్‌ఓలు కోరుతున్నారు.

Zone Guide

హరితహారాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ

బొంరాస్‌పేట: మండల పరిధిలో నిర్వహించే హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ హరినందనరావు కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధశాఖల సిబ్బందితో హరితహారం కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మూడో విడత హరితహారం కార్యక్రమం విజయం చేసేందుకు అందరూ కృషిచేయాలని సూచించారు. వర్షాలు సరిగా కురవకపోవడంతో లక్ష్యం చేరడం ఇబ్బందిగా మారిందన్నారు. అనుకూలం ఉన్న చోట మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన సిబ్బందికి సూచించారు. పొలం గట్లపై మొక్కలను విరివిగా నాటాలని చెప్పారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది, ప్రజాప్రతినిధులు సహరించాలని కోరారు.

సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళి

దౌల్తాబాద్: గీత కార్మికులు ఆర్థికంగా, రాజకీయంగా పురోగతి సాధించాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్కయ్యగౌడ్ తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367 జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకుడు పులీందర్, గౌడ సంఘం నాయకులు ఉన్నారు.



నివాళులు అర్పిస్తున్న నాయకులు

కొడంగల్ సమాచారం

పేరు	అధికారి	సెల్‌నంబర్
వెంకటేశ్	తహసీల్దార్	79950 61191
వీరబ్రహ్మచారి	ఎంపీడీఓ	70955 05339
వెంకట్రామరెడ్డి	ఎంఈఓ	99518 11300
జయరాం	సీడీపీఓ	94404 95189
వినయ్‌కుమార్	ఏడీఏ	72888 94347
బాలాజీ ప్రసాద్	ఏఓ	72888 94348
శంకర్	సీఐ	94409 00917
దాస్రూ నాయక్	ఎస్ఐ	94409 04761
సతీష్	ఎస్ఐ	80968 49340

కాంగ్రెస్‌కు నాయకుడు లేడు

మంత్రి మహేందర్‌రెడ్డి

పెద్దేముల్: తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకుడు లేడని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి విమర్శించారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే రైతులందరికీ రుణమాఫీ వరిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి మాట్లాడుతూ.. జిల్లా ఆస్పత్రిలో రక్తశుద్ధియంత్రం ఏర్పాటు చేస్తామన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు పాల్గొన్నారు.

తాండూరు టౌన్: రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు అండగా ఉంటుందని రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. తాండూరులోని బసవన్నకట్ట సమీపంలో నిర్మించిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సీఎం కేసీఆర్ కసరత్తు చేస్తున్నారని తెలిపారు. సభలు, సమావేశాలు జరుపుకొనేందుకు అవసరమైన భవన నిర్మాణానికి రూ.5 లక్షలు అందజేసినట్లు మంత్రి తెలిపారు.

హలో సాక్షి..
పరిగి:
90102 99041,
94900 20475,
గండేడ్:
94418 34777
కుల్కచర్ల:
96661 51575
దోమ:
9490728922
పూడూరు:
98490 79773

సాక్షి వికారాబాద్

మన పరిగి

శనివారం | ఆగస్టు | 19 | 2017





మండల పరిధిలోని కాలమ్మ దగ్గర విద్యుత్ వైర్లు పొలాల్లో వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. పొలాల్లో పనులు చేసేందుకు రైతులు జంకుతున్నారు. ఈ వైర్లు ఏ దారుణాలకు దారితీస్తోందనని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో సార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని తెలిపారు. మూగ జీవాలు మృత్యువాత పడిన ఘటనలు ఉన్నాయి.

– కుల్కచర్ల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90102 99041

టీకాలు తప్పనిసరి

- ఒక్క టీకాతో రూబెల్లా, తట్టు దూరం
- కొనసాగుతున్న టీకాల పంపిణీ

పరిగి: రూబెల్లా టీకాలు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి డాక్టర్ అమీన నజ్‌నిన్ పేర్కొన్నారు. పరిగిలోని సెయింట్ గోన్సాలో గార్షియా ఉన్నత పాఠశాలలో శుక్రవారం రూబెల్లా టీకా విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 9నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలని సూచించారు. ఈ ఒక్క టీకా వేయిస్తే మీజిల్స్, రూబెల్లా వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చని తెలిపారు. వైద్య సిబ్బందికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేరి, సిబ్బంది రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



కుల్కచర్ల: అముదాలగడ్డ పాఠశాలలో టీకాలు వేస్తున్న సిబ్బంది



పరిగి: విద్యార్థులకు రూబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

తట్టు, రూబెల్లాపై అప్రమత్తంగా ఉండండి

కుల్కచర్ల: పిల్లలందరికీ తప్పనిసరిగా తట్టు, రూబెల్లా నివారణ టీకాలు వేయాలని మండల విద్యాధికారి అబిబ్ హమ్మద్ సూచించారు. ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి వేయించాలని చెప్పారు. మండల కేంద్రంతో పాటు బండవెల్కిచర్ల, చాపలగూడెం, కామునిపల్లి, ఇప్పాయిపల్లి, అముదాలగడ్డ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9 నెలల నుంచి 19 ఏళ్లలోపు వారందరికీ తప్పనిసరిగా టీకాలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక వైద్యులు మురళీ, సీహెచ్ఓ చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.



కుల్కచర్ల: బండవెల్కిచర్ల పాఠశాలలో టీకాలు..



కుల్కచర్ల: కామునిపల్లిలో టీకాలు వేస్తున్న సిబ్బంది

న్యూస్ బాక్స్

అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోండి

పరిగి: పట్టణంతోపాటు వివిధ గ్రామాల్లో విచ్చలవిడిగా అనుమతులు లేకుండా చేస్తున్న అక్రమ లేఅవుట్లు వెలిశాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి పీర్‌మహ్మద్, మండల కార్యదర్శి వెంకటేశ్ డిమాండ్ చేశారు. పరిగి తహసీల్దార్ అబీద్‌అలీని శుక్రవారం కలిసి ఫిర్యాదు చేశారు. అనుమతులు తీసుకోకుండా.. వెంచర్లు చేస్తున్నా.. సంబంధిత శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అక్రమార్కులు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి సైతం గండి కొడుతున్నారని తెలిపారు. నాలా లేకుండానే వెంచర్లు చేస్తున్నారని, కనీస సౌకర్యాలు కల్పించకుండా వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

దాదాపూర్‌లో యువత స్వచ్ఛ భారత్



దాదాపూర్‌లో స్వచ్ఛ భారత్ యువజన సంఘ నాయకులు.

దోమ: గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని శ్రీ చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు కాశయ్య తెలిపారు. మండల పరిధిలోని దాదాపూర్ ఎస్సీ కాలనీలో శుక్రవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. చెత్తాచెదారాన్ని శుభ్రం చేసి, మురుగు తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో తాము సహకాం అందిస్తామన్నారు. మున్ముందు గ్రామాల్లో పలు అవగాహన కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు శేఖర్, సుబ్బు, సురేశ్, కేశవులు, దస్తయ్య, లక్ష్మణ్ ఉన్నారు.

ఇంటింటి భూ సర్వే ముమ్మరం

కుల్కచర్ల: ప్రతి ఇంటికి సంబంధించిన భూములను సర్వే చేసి ప్రతి సర్వే నంబర్ వెబ్‌లాండ్ చేస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ శంకర్ తెలిపారు. మండల పరిధిలోని అనంతసాగర్, ఇప్పాయిపల్లి, మక్తవెంకటాపూర్ గ్రామాల్లో శుక్రవారం మూడు బృందాలు ఇంటింటి భూ సర్వే చేశారు. రైతుల భూవివరాలు ఇప్పటివరకు వెబ్‌ల్యాండ్‌లో రాకపోవడంతో ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబం వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. భూ విక్రేతలకు, కొనుగోలుదారులకు ఇద్దరి సమక్షంలో భూ సమస్యల పరిష్కారానికి సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రతి గ్రామంలో 15 రోజుల పాటు ఇంటింటి సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఇంటింటిని ప్రతి కుటుంబాన్ని క్షుణంగా పరిశీలించి సర్వే చేస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది అనంత సేనారావు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న భూ సర్వే

దోమ: మండలంలోని పలు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు భూ సర్వేను చేపడుతున్నారు. మండల పరిధిలోని పాలేపల్లి, దాదాపూర్, శివారెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం వీఆర్‌ఓలు ఇంటింటికి తిరిగి రైతుల భూమి వివరాలను సేకరించారు. భూ సర్వేకు రైతులందరూ సహకరించాలని వీఆర్‌ఓలు కోరుతున్నారు.



దాదాపూర్‌లో భూ సర్వే నిర్వహిస్తున్న వీఆర్‌ఓలు



ఇప్పాయిపల్లిలో ఇంటింటి సర్వే చేస్తున్న తహసీల్దార్ సిబ్బంది

లోకల్ వాయిస్

రెవెన్యూ శాఖలోనే ఉంచాలి



కుల్కచర్ల: వీఆర్‌ఏలు, వీఆర్‌ఓలను రెవెన్యూ శాఖ నుంచి వ్యవసాయ శాఖలోకి మార్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరికాదు. ఇప్పటివరకు రాత్రి పగలు కష్టపడి పనిచేశాం. ఇప్పుడు ఇంటింటి భూ సర్వే చేస్తున్నాం. ఇంత చేస్తున్న మమ్మల్ని నిర్వీర్యం చేయాలని చేసే నిర్ణయం సరికాదు. రెవెన్యూలోనే ఉంచాలి.

– బాల్‌రాజ్, వీఆర్‌ఓల సంఘం జిల్లా అధ్యక్షుడు, కుల్కచర్ల

కోర్టు స్టేతో ఆనందం దూరం



విద్యుత్ ఔట్ సోర్సింగ్ కార్మికుల గురించి ప్రభుత్వం ఆలోచించాలి. చాలీ చాలని వేతనాలతో, ఉద్యోగ భద్రత లేక వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాం. కాంట్రాక్టర్ల సంకెళ్ల నుంచి మమ్మల్ని విముక్తి చేయాలి. కోర్టు స్టేతో మా జీవితాల్లో సంతోషం లేదు.

– తిరుపతయ్య, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి, కుల్కచర్ల

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



లై: సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి)
11.15, 2.15,
6.30, 9.30
జయ జానకి నాయక: శారద 70
ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి)
11.15,
2.15, 6.30, 9.30
ఫిదా:
భవాని 70 ఎంఎం(పరిగి)
11.15, 2.15, 6.30, 9.30
సెల్ 9666949797



అందరూ మొక్కల సంరక్షణ చేపట్టాలి

దోమ: ప్రతిఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని అంగన్‌వాడీ కార్యకర్త భారతమ్మ సూచించారు. మండల పరిధిలోని ఐనాపూర్‌లో శుక్రవారం హరితహారంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రం బాలింతలు, గర్భిణీలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొక్కలు నాటి వనంలా ఎదిగేంత వరకు అందరూ సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు ఉంటేనే మానవుడి మనుగడ ఉంటుందని గుర్తుచేశారు.

న్యూస్ బాక్స్

నోటు పుస్తకాల పంపిణీ

పరిగి: మడల పరిధిలోని నస్కల్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నోటుపుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కాసుల వెంకటయ్య 245 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల అభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పాండు, నాయకులు శ్రీనివాస్, ప్రవీణ్, మల్లేశ్, కృష్ణ, ఖాజా, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



నస్కల్ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాయకులు

నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకుంటున్న ఎంఈఓ



గొడుగోనిపల్లిలో భోజనం పరిశీలిస్తున్న మండల విద్యాధికారి

దోమ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యంగా మధ్యాహ్న భోజనం అందించాలని మండల విద్యాధికారి హరిశ్చందర్ సూచించారు. మండల పరిధిలోని గొడుగోనిపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో త్రీఆర్స్‌ను పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో సీఆర్‌పీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు పరిగిలో ఎస్టీయూ ఆవిర్భావ వేడుకలు

పరిగి: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బసిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేడు శనివారం ఉదయం 10 గంటలకు పరిగిలోని టీటీడీ కల్యాణ మండపంలో వేడుకలు జరుగుతాయని వివరించారు. సీపీఎస్ అంతం.. ఎస్టీయూ పంతం అనే నినాదం ఉత్సవాలు కొనసాగుతాయని, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

ఉత్సవాలు ప్రశాంతంగా చేసుకుందాం



ఉత్సవ కమిటీ సమావేశం

పరిగి: వినాయక ఉత్సవాలు శాంతియుతంగా చేసుకునేందుకు అందరూ సహకరించాలని గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బీమయ్య, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ కోరారు. పట్టణంలోని ధర్మశాలలో శుక్రవారం ఉత్సవ కమిటీలు, పట్టణ ప్రముఖులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. వినాయక మండపాల ఏర్పాటు, అనుమతులు, ఊరేగింపు, నిమజ్జనం తదితర అంశాలపై చర్చించారు. మండపాల నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌లో అనుమతులు పొందడంతో పాటు ప్రధాన ఉత్సవ కమిటీకి తెలపాలని సూచించారు. నిమజ్జనం వరకు మద్యం తదితర అలవాట్లకు యువత దూరంగా ఉండాలని కోరారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె

అనంతగిరి: తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని సెర్ప్ మండల స్థాయి ఉద్యోగులు తెలిపారు. అకౌంటెంట్, ఆపరేటర్, అటెండర్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు మోకాళ్లపై కూర్చొని శుక్రవారం నిరసన వ్యక్తంచేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెర్ప్ ఉద్యోగులు పట్టణంలోని డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు.

అధికారుల ఫోన్ నంబర్లు

పూడూరు మండల సమాచారం

తహసీల్దార్ కిషన్	7995061184
ఎంపీడీఓ సుధారాణి	9949995473
మండల విద్యాధికారి	9440419580
ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ వరలక్ష్మి	9966348659
ఎంపీడీఓ కార్యాలయ ఈఓపీఆర్డీ జయరాం	9701345071
ఎంపీడీఓ కార్యాలయ జూ.అసిస్టెంట్ అంజయ్య	9951887686
పంచాయతీరాజ్ ఏఈ	9440731140
జిల్లా పరిషత్ ఏఈ శ్రీనివాస్	9440544682
వ్యవసాయ అధికారి రామ్మోహన్	7288894665
హార్టి కల్చర్ అధికారి	8374449822
విద్యుత్తు సహాయ ఇంజినీర్ మహవీర్	9440813089
ఆర్‌డబ్ల్యూస్ ఏఈ నర్సింహ	7995660542
మండల ఐకేపీ ఏపీఎం	9849908910
మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9908591060
ఈజీఎస్ ఏపీఓ రాములు	7095512679
చన్గోముల్ ఎస్ఐ ఆంజనేయులు	9885814646
మండల ఎక్సైజ్ ఎస్ఐ ప్రభాకర్	8008310088

‘ఉత్తమ’ పురస్కార గ్రహీతలకు సన్మానం



తహసీల్దార్ అబిద్‌అలీని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



డీఎస్పీ అశ్ఫక్, తహసీల్దార్ అబీద్‌అలీ తదితరులను సన్మానిస్తున్న ‘మేవా’ నాయకులు

పరిగి: మండలం నుంచి ఆరుగురు జిల్లాస్థాయి అవార్డులు, ఒకరు రాష్ట్రస్థాయి అవార్డు పొందడం గర్వకారణమని పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు మీర్‌మహేమూద్, ఎంపీడీఓ విజయప్ప, సర్పంచ్ విజయమాల, ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ (మేవా) జిల్లా అధ్యక్షుడు మోయిజ్ హర్షం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారాలు పొందిన తహసీల్దార్ అబీద్‌అలి, డీఎస్పీ అశ్ఫక్, వసతిగృహ సంక్షేమ అధికారి వెంకట్, వీఆర్వో ఖదీర్, కానిస్టేబుల్ సుదర్శన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు నారాయణ్‌రెడ్డి, సమద్, మునీర్, జాఫర్, నయీమొద్దీన్, సాదక్, మౌలానా, బషీర్, అర్షద్, షాహెద్, సర్వర్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు వైఎస్సార్‌సీపీ ఘన సన్మానం

రాష్ట్రస్థాయి అవార్డు గర్వకారణమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కొళ్ల యాదయ్య, జిల్లా కార్యదర్శి ఖాద్రీ కొనియాడారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ అబిద్ అలీని ఘనంగా సన్మానించారు. అబిద్‌అలీ నిరంతరం ప్రజలకు సేవలందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్, కేశవులు, మహిపాల్, యాదయ్య, శ్రీను, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

హలో సాక్షి..

తాండూరు: 99852 23745
తాండూరు టౌన్: 98499 00764
తాండూరు రూరల్: 99088 48267
యాలాల: 90102 04587
పెద్దేముల్: 94900 13213
బషీరాబాద్: 95504 41338
కరన్‌కోట్: 81256 59372

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

పీస్ కమిటీ సమావేశం

- శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి
- ప్రజాప్రతినిధులు, పోలీసుల పిలుపు



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

యాలాల: కులమతాలకు అతీతంగా పండగలను ప్రశాంత వాతవరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని ఎంపీపీ సాయన్నగౌడ్, ఎస్‌ఐ వెంకటేశ్వర్‌గౌడ్ ఆకాంక్షించారు. యాలాల పీఎస్ ఆవరణలో వివిధ వర్గాలకు చెందిన నాయకులతో శుక్రవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. విగ్రహాలు ప్రతిష్ఠించే వారు మండపాల వివరాలను ముందుగా పీఎస్‌లో నమోదు చేయించాలని సూచించారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైకులు, పాటలను అనుమతిస్తామని చెప్పారు. మండల పాల వద్ద తప్పనిసరిగా ఒకరిని బాధ్యులుగా పెట్టి, విద్యుత్ సరఫరా కోసం సరైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. మండపాల సమీపంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వచ్చే నెలలో బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రతిఒక్కరూ కలిసి మెలసి వేడుకలు జరుపుకోవాలని చెప్పారు. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, బీజేపీ నాయకులు బాలేశ్వర్‌గుప్తా, హన్మంతు, ఏఎంసీ వైస్ చైర్మన్ అనంతయ్య ముదిరాజ్, ఎంపీటీసీ సభ్యుడు వీరేశం, మైనార్టీ నాయకులు బషీరొద్దీన్, సర్పంచ్‌లు వెంకటయ్య, బిచ్చన్నగౌడ్ ఉన్నారు.



తాండూరు నుంచి వికారాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డు పనులు జరుగుతున్నాయి. అయితే రహదారి విస్తరణ కోసం చేపట్టిన తవ్వకాలు ప్రమాదకరంగా మారాయి. కనీసం వీటి వద్ద సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. - తాండూరు:

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9985223745

zone guide

కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా మహబూబ్



తాండూరు రూరల్: కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ తాండూరు మండల అధ్యక్షుడిగా మల్కాపూర్ గ్రామానికి చెందిన ఘనాపూర్ మహబూబ్ నియామకమయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు అయాబ్ అన్సారీ శుక్రవారం అతడికి నియామక పత్రం అందజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మహబూబ్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్కాపూర్ జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాఘునాథ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధికి సహకరించండి

మోమిన్‌పేట: అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ రత్నమ్మ కోరారు. మండలంలోని ఇజ్రా చిట్టంపల్లిలో రూ.4లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10లక్షల ప్రోత్సాహక నిధులు విడుదల చేసిందన్నారు. ఆ నిధుల నుంచి సీసీ రోడ్డు పనులు, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరి సహాయం అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించాలని ఆమె కోరారు.

తాండూరులో కూరగాయల ధరలు.. కిలోకు

టమాట	రూ.40	బీన్స్	రూ.40
ఆలుగడ్డ	రూ.20	బీర	రూ.40
దొండ	రూ.30	కాకర	రూ.30
క్యారెట్	రూ.80	వంకాయ	రూ.50
ఉల్లి	రూ.40	చిక్కుడు	రూ.40
పచ్చి మిర్చి	రూ.40	క్యాలీఫ్లవర్	రూ.30
క్యాబేజి	రూ.20	కీర	రూ.40
బెండ	రూ.30	క్యాప్సికం	రూ.50

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

ధారూరు: పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదును మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం నిర్వహిం చారు. మండలంలోని తరిగోపు ల, మైలారం, నాగారం, మోమిన్‌కలా న్, మోమిన్ ఖుర్దు, దోర్నాల్, స్టేషన్‌ధారూరు, ధారూరు గ్రామాల్లో స భ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు సతీష్‌కుమార్ మాట్లాడుతూ పీఆర్‌సీ బకాయిలు, మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్‌కేర్ లీవ్‌ల మంజూరు, సకలజనుల సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు 16 రోజుల నగదు రహిత సెలవులు ఇ ప్పించాలని డిమాండ్ చేశారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీ.కృష్ణ, బాధ్యులు మహేందర్, ఎం.మల్లికార్జున్, ధన్ రాజ్, జీ.మల్లికార్జున్, సుదర్శన్, శ్రీనివాస్ యాదగిరి, కృష్ణమూర్తి, రాఘవేందర్, నర్సింహులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సదస్సులు

నవాబుపేట: సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ యాదయ్య అన్నారు. మండలంలోని వట్టిమీనపల్లి, యాపూర్ గ్రామాల్లో రెవె న్యూ సదస్సులను శుక్రవారం నిర్వహించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి ఒకే పాసుపుస్తకం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతీ రైతు వారి భూములను ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు.



టాయిలెట్: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00
నేనేరాజు నేనేమంత్రి: శాంత్‌మహల్ 11.00, 2.00, 6.00, 9.00
ఫిదా: శ్రీలక్ష్మీమహల్ 11.30, 2.30, 6.30, 9.30
జయ జానకి నాయక: చంద్ర 11.00, 2.00, 6.00, 9.00

కాంగ్రెస్‌కు నాయకుడు లేడు

- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- పెద్దేముల్‌లో కార్యకర్తల సమావేశం



పెద్దేముల్‌లో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

పెద్దేముల్: తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకుడు లేడని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి విమర్శించారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే రైతులందరికీ రుణమాఫీ వరిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి మాట్లాడుతూ.. జిల్లా ఆస్పత్రిలో రక్తశుద్ధియంత్రం ఏర్పాటు చేస్తామన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, ఎంపీపీ వాణీశ్రీ,, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బుజ్జమ్మ, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గోపాల్‌రెడి పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు అండగా..

తాండూరు టౌన్: రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు అండగా ఉంటుందని రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. తాండూరులోని బసవన్నకట్ట సమీపంలో నిర్మించిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సీఎం కేసీఆర్ కసరత్తు చేస్తున్నారని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు సభలు, సమావేశాలు జరుపుకొనేందుకు అవసరమైన భవన నిర్మాణానికి గాను రూ.5 లక్షలు అందజేసినట్లు మంత్రి తెలిపారు. ఇంకా ఏమైనా వసతులు కావాలన్నా తప్పకుండా నిధులు కేటాయిస్తామని చెప్పారు. అనంతరం తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ మాట్లాడుతూ.. రిటైర్మెంట్ తర్వాత దొరికే సమయాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని కోరారు. ఉద్యోగులు యూనియన్‌గా ఏర్పడి సమాజంలో జరుగుతున్న అంశాలపై చర్చించాలని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జి.బస్వరాజ్, జె.బస్వరాజ్, దత్తాత్రేయ, శివరాజ్, రాజారత్నం తదితరులు మంత్రిని ఘనంగా సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసిఫ్, కౌన్సిలర్ రవికుమార్, ఎంపీపీ లక్ష్మమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు రవిగౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి



నివాళులర్పిస్తున్న నాయకులు


బషీరాబాద్: గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సంఘం మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాలకు విముక్తి కల్పించిన పోరాట యోధుడని పాపన్న అని కొనియాడారు. గౌడ సంఘం సభ్యులు దస్తయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, పండిట్‌గౌడ్, చిన్న కాశప్ప, నీరంజన్‌గౌడ్, అంజిలయ్యగౌడ్, శ్యామయ్యగౌడ్, రామేష్ గౌడ్, అమిత్‌గౌడ్, రాజుగౌడ్, కిష్టయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె

అనంతగిరి: తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని సెర్ప్ మండల స్థాయి ఉద్యోగులు తెలిపారు. అకౌంటెంట్, ఆపరేటర్, అటెండర్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు మోకాళ్లపై కూర్చొని శుక్రవారం నిరసన వ్యక్తంచేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెర్ప్ ఉద్యోగులు పట్టణంలోని డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ తాము పన్నెండేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్నా పర్మినెంట్ చేయడం లేదన్నారు. కనీస వేతనం రూ.18,500లు, అటెండర్లకు రూ.10,500 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

లోకల్ వాయిస్

అనుసంధానం చేయాలి



ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయనికి అనుసంధానం చేయాలి. 5ఎకరాల భూమి కలిగి ఉన్న రైతులకు పొలం పనుల్లో పంట పెట్టడం, కలుపు తీయడం, కోత కోయడం తదితర పనుల కోసం కూలీలను ఇవ్వాలి. దీనివల్ల రైతులకు న్యాయం జరుగుతుంది. ప్రస్తుతం ఉపాధిలో చేస్తున్న పనులతో ఎలాంటి ఉపయోగం ఉండటం లేదు.

\- హన్మంత్‌రెడ్డి, రైతు, కొర్విచెడ్

ఇసుక రవాణా ఆపాలి



కాగ్నా నదిలో ఇసుక అక్రమ రవాణాను అధికారులు నివారించాలి. ఇష్టానుసారంగా ఇసుకను తోడటం వలన భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో ఎత్తిపోతల సంపు నీళ్లు లేకుండా వట్టిపోతోంది. అలాగే ప్రభుత్వ పనులకు తరలించే ఇసుకకు ఎత్తిపోతలకు పైభాగాన అనుమతులివ్వాలి. లేదంటే భవిష్యత్తులో కష్టాలు తప్పవు.

\- రాజేందర్‌రెడ్డి, రైతు, నవాంద్గి

బషీరాబాద్‌లో అక్రమ వెంచర్

- ప్రభుత్వ అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు
- డీటీపీసీ హెచ్చరించినా ఆగని దందా
- గ్రామ పంచాయతీ నుంచి నోటీసులు జారీ



బషీరాబాద్‌లో వెలసిన అక్రమ వెంచర్

బషీరాబాద్:

ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా కొందరు రియల్టర్లు బషీరాబాద్‌లో అక్రమ వెంచర్ నిర్మించారు. మండల కేంద్రంలోని టాకీ తండా కాలనీలో భీంరావు అనే వ్యక్తి పేరున సర్వేనంబర్స్ 131 /ఎ, 131 /బి 131 /సి, 131 /డిలోని 8 ఎకరాల పట్టా భూమిలో వెంచర్ ఏర్పాటు చేశారు. గతంలో వ్యవసాయ భూమిగా ఉన్న ఈ భూమిని 2013లో గ్రామ పంచాయతీ ద్వారా వాణిజ్య భూమిగా బదిలీ చేస్తూ బషీరాబాద్ పంచాయతీ అధికారులు పట్టాదారుకు అనుమతిచ్చారు. అయితే వాణిజ్య పరమైన భూమిలో వెంచరు నిర్మించాలంటే లేఅవుట్, నాలా కనెక్షన్, డీటీపీసీ అనుమతులు తప్పనిసరి. కానీ ఇవేవీ లేకుండానే 'మహరాజు కాలనీ' పేరున అక్రమంగా ప్లాట్లు విక్రయిస్తున్నారు. ఇదే విషయమై గతంలో డీటీపీఓ దాడులు చేసి వెంచర్‌లోని రాళ్లను ధ్వంసం చేశారు. అయినా వెంచరుదారులు వినిపించుకోవడం లేదు. నిబంధనలు అతిక్రమించి మళ్లీ యథావిధిగా విక్రయాలు ప్రారంభించారు. దీంతో బషీరాబాద్ పంచాయతీ అధికారులు వెంచరులో ఎలాంటి విక్రయాలు జరుపరాదని సంబంధిత వెంచరు యజమానికి నోటీసులు జారీ చేశారు. ఇదిలా ఉండగా తమ వెంచర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయని ప్రచారం చేస్తూ అమాయకులను మభ్యపెట్టి ప్లాట్లు విక్రయిస్తున్నారు. వెంచర్‌కు పర్మిషన్ లేదనే విషయం తెలుసుకొని కొందరు విక్రయదారులు ఆందోళన చెందుతున్నారు. అప్పు చేసి కొనుగోలు చేసిన ప్లాట్లకు అనుమతులు లేవంటే తాము ఏం చేయాలని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

మూడు రోజులు గడువిచ్చాం



ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన మహరాజు కాలనీ వెంచర్ యజమానికి నోటీసులు జారీ చేశాం. మూడు రోజుల్లో అనుమతులు తీసుకోవాలని గడువు విధించాం. ఇచ్చిన గడువులోపు ప్రభుత్వ అనుమతులు తీసుకోకపోతే వెంచరును ధ్వంసం చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

\- రాజు, పంచాయతీ కార్యదర్శి

మెరుగైన సేవలు అందించాలి



పెద్దేముల్: పెద్దేముల్‌లో ఏర్పాటు చేసిన డీవీఆర్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంకు)ను మాజీ మంత్రి డీకే అరుణ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజలు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని బంక్ నిర్వాహకుడు విష్ణువర్ధన్‌రెడ్డికి సూచించారు. మాజీ ఎమ్మెల్యే నారాయణరావు, కాంగ్రెస్ నేతలు కార్తీక్‌రెడ్డి, రమేష్, నరేష్, ధారాసింగ్, రాకేష్, రోహిత్, నారాయణరెడ్డి, జనార్దన్‌రెడ్డి, నరేష్‌రెడ్డి ఉన్నారు.

ఇంటర్వ్యూ



రవికుమార్
అంశం: పథకాల అమలు
హోదా: ఎంపీడీఓ

ప్రశ్న: మండలంలో సంక్షేమ పథకాల అమలు ఎలా జరుగుతోంది.?
జవాబు: ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నాం.
ప్రశ్న: మండలంలో ఎన్ని ఆసరా పింఛన్లు ఉన్నాయి..?
జవాబు: 5,161 మందికి ఆసరా పింఛన్లు అందిస్తున్నాం.
ప్రశ్న: మండలంలో ఎంత మందికి ఒంటిరి మహిళా పింఛన్లు అందిస్తున్నారు.? కొత్త వారికి ఎప్పుడు ఇస్తారు..?
జవాబు: 209 మందికి ఒంటరి మహిళలను గ్రామ సభల ద్వారా గుర్తించి పెన్షన్లు అందజేస్తున్నాం. కొత్తగా ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే ప్రభ్వు నిబంధనల ప్రకారం ఎంపిక చేసి మంజూరు కోసం ఉన్నతాధికారులకు పంపిస్తాం.
ప్రశ్న: ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి..? లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారు.?
జవాబు: ఎస్సీ కార్పొరేషన్ కింద సబ్సిడీ రుణాల కోసం 151 దరఖాస్తులు వచ్చాయి. బ్యాంకు అధికారులతో కలిసి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం. అర్హులను ఎంపిక చేస్తాం.
ప్రశ్న: ఓబీసీ, మైనార్టీలకు సబ్సిడీ రుణాలు ఇస్తున్నారా..?
జవాబు: దీనిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు.

\- బషీరాబాద్:

ఆటకు అనుకూలమేది?

- పిల్లల ఆటకు ఉపయోగపడని పార్కులు
- గుబురుగా పెరిగిన పిచ్చిమొక్కలు
- రూ.లక్షల్లో నిర్వహణ ఖర్చులు



ఖాజన్‌సీబాగ్‌లో పిచ్చి మొక్కలతో నిండిన పార్కు



గాంధీ పార్కులో పిచ్చి మొక్కలు

వికారాబాద్ అర్బన్: మున్సిపల్ పరిధిలో ఉన్న పార్కులు పిల్లల ఆటలకు పనికిరాకుండా పోతున్నాయి. పట్టణంలోని పార్కుల్లో పిచ్చి మొక్కలు మొలిసి ఆడుకోవడానికి, వాకింగ్‌కు కూడా ఇబ్బందికరంగా మారింది. పిల్లలు ఆడుకునేందుకు పట్టణంలో ఆరు పార్కులను అనుకూలంగా ఉంచుతున్నట్లు, ఆట వస్తువులు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ అధికారులు రికార్డులో చూపుతున్నారు. వాస్తవానికి పార్కుల్లో ఆట వస్తువులు లేవు. మునిసిపల్ పక్కనే ఉన్న గాంధీ పార్కులో కొన్ని ఆట వస్తువులు ఉన్నా పిచ్చి మొక్కలు భారీగా పెరగడంతో చిన్నారులు అక్కడికి వెళ్లడానికి భయపడుతున్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో పార్కులున్నా వాటి నిర్వహనను అధికారులు ఏనాడో మర్చిపోయారు. పార్కుల నిర్వహణకు మాత్రం ఏటా దాదాపు పది లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు అధికారులు లెక్కలు చూపుతున్నారు. ఏటా ఆట వస్తువులు కొనుగోలు చేస్తున్నట్లు, పార్కులను శుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య సిబ్బందిని ఉపయోగిస్తున్నట్లు చెబుతున్నారు. కాని ఏ పార్కులో కూడా పారిశుద్ధ్య పనులు చేయడంలేదు. దీంతో పార్కులు చెత్త డంపింగ్ యార్డులుగా మారాయి.

పట్టణవాసులకు కొంత అనువుగా ఉన్న ఒకే ఒక గాంధీ పార్కు కాస్త వర్షం పడితే చా లు నీటితో నిండుతోంది. ఇందులో పిల్లలు, పెద్దలు వెళ్లకుండా మారుతోంది. బీటీఎస్‌లోని పార్కులో ఆట వస్తువులున్నా ఉపయోగపడడం లేదు. సాకేత్ నగర్‌లోని పార్కు చుట్టూ పిచ్చి మొక్కలు మొలవడంతో పార్కు పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఖాజన్‌సీ బాగ్‌లో పార్కు నిర్వహణ దుర్భరంగా ఉంది. వ్యర్థాలను పార్కులోనే వేస్తుండడంతో పార్కు కాస్త డంపింగ్ యార్డుగా మారింది. గాంధీ కాలనీ సమీపంలో ఉన్న పార్కుల్లో ఆటవస్తువులు ఉన్నా నిర్వహణ లేక తుప్పుబట్టాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పార్కులను బాగుచేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.



ధారూరు: తాండూర్– వికారాబాద్ ప్రధాన మార్గంలో మండలం బాచారం గ్రామంలో సమీపంలో ఉన్న యు టర్న్ మలుపు ప్రమాదకరంగా ఉంది. ఈ రోడ్డులో లారీలు, ఇతర వాహనాలు తరచూ బోల్తాపడుతున్నాయి. వాహనాల్లో తరలిస్తున్న విలువైన సామగ్రి ధ్వంసమవుతోంది. ఈ మలుపులో కనీసం స్పీడ్ బ్రేకులు కూడా లేకపోవడంతో వాహనదారులు అతివేగంగా వెళ్తున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

న్యూస్ బాక్స్

అభివృద్ధికి సహకరించండి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

మోమిన్‌పేట: అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ రత్నమ్మ కోరారు. మండలంలోని ఇజ్రా చిట్టంపల్లిలో రూ.4లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10లక్షల ప్రోత్సాహక నిధులు విడుదల చేసిందన్నారు. ఆ నిధుల నుంచి సీసీ రోడ్డు పనులు, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరి సహాయం అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, నాయకులు సుభాష్, ఏఈఈ ప్రణీత్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో నాయకులు

ధారూరు: పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదును మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించారు. మండలంలోని తరిగోప్పుల, మైలారం, నాగారం, మోమిన్‌కలాన్, మోమిన్‌ఖుర్దు, దోర్నాల్, స్టేషన్ ధారూరు, ధారూరు గ్రామాల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు సతీష్‌కుమార్ మాట్లాడుతూ పీఆర్‌సీ బకాయిలు, మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్‌కేర్ లీవ్‌ల మంజూరు, సకలజనుల సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు 16 రోజుల నగదు రహిత సెలవులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీ.కృష్ణ, బాధ్యులు మహేందర్, ఎం.మల్లికార్జున్, ధన్‌రాజ్, జీ.మల్లికార్జున్, సుదర్శన్, శ్రీనివాస్ యాదగిరి, కృష్ణమూర్తి, రాఘవేందర్, నర్సింహులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సదస్సులు



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

నవాబుపేట: సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ యాదయ్య అన్నారు. మండలంలోని వట్టిమీనపల్లి, యాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను శుక్రవారం నిర్వహించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి ఒకే పాసుపుస్తకం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతీ రైతు వారి భూములను ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. కుటుంబ యజమాని మరణిస్తే అతని పేరుమీద ఉన్న భూమిని వారసులకు బదిలీ చేయించుకోవాలన్నారు. ఎవరి భూములను వారు సరి చేసుకుని హద్దులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు విజయ్‌భాస్కర్, వెంకటేష్, చాంద్‌పాష. రైతులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఆ రోడ్డు నాలుగు వరుసలేనా?



ధారూరు: తాండూర్–వికారాబాద్‌ల మధ్య ఉన్న డబుల్ లేన్ రోడ్డును నాలుగు లేన్లుగా మారుస్తున్నట్లు ప్రకటించింది. ధారూరు నుంచి తాండూర్ మార్గంలో సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చడంలోను వెడల్పు తగ్గించారు. నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణం అంటే మొత్తం 48 ఫీట్ల రోడ్డుగా నిర్మించాలి. నాలుగు లైన్లకు బదులుగా మూడు లేనులుగా అవుతున్నాయన్న అనుమానాలున్నాయి.

- పి.బల్వంత్‌రెడ్డి, రైతు, ధార్మపూర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఉద్యోగ భద్రత కల్పించేవరకూ సమ్మె



మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

అనంతగిరి: తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని సెర్ప్ మండల స్థాయి ఉద్యోగులు తెలిపారు. అకౌంటెంట్, ఆపరేటర్, అటెండర్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు మోకాళ్లపై కూర్చొని శుక్రవారం నిరసన వ్యక్తంచేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెర్ప్ ఉద్యోగులు పట్టణంలోని డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ తాము పన్నెండేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్నా పర్మినెంట్ చేయడం లేదన్నారు. కనీస వేతనం రూ.18,500లు, అటెండర్లకు రూ.10,500లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, చెన్నయ్య, నవీన్, లక్ష్మి, ఆయా మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

వెండితెర



ఫిదా: సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30
గౌతమ్‌నంద: శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
వాసుకీ: చంద్ర (తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00

నడిరోడ్డులో శిలాఫలకం



వికారాబాద్ అర్బన్: పట్టణంలోని రాజీవ్ గృహ కల్పలో నడిరోడ్డులో శిలాఫలకం ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గృహకల్పలోని నాలుగో వీధిలో సుమారు 40 కుటుంబాలు నివాసిస్తుంటాయి. రాత్రి పూట వాహనదారులు వేగంగా వచ్చి ఈ శిలాఫలకానికి ఢీకొని గాయపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కాలనీకి కొత్తగా వాహనాలపై వచ్చే వారు ప్రమాదాలకు గురవుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శిలాఫలకాన్ని నడీరోడ్డులో నుంచి తొలగించి పక్కన ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

Zone Guide

నేటి నుంచి గ్రామ కమిటీల ఎంపిక

ధారూరు: శనివారం నుంచి మండలంలోని 25 పంచాయతీల్లో గ్రామ కమిటీలను ఎంపిక చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం రాళ్లచిట్టెంపల్లి, మున్నూరుసోమారం, కాచారం, ధర్మాపూర్, కొండాపూర్‌కలాన్, నర్సాపూర్, గడ్డమీది గంగారం గ్రామాల్లో ఈ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొంటారని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

మూడో రోజుకు జీడీఎస్‌ల సమ్మె



సమ్మెలో పాల్గొన్న జీడీఎస్‌లు

మోమిన్‌పేట: గ్రామీణ డాక్ సర్వీస్ జీడీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడో రోజుకు చేరిన సమ్మెలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల వలే తమకూ 8గంటల పని కల్పించి, సివిల్ సర్వేంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ జీతంతో జీడీఎస్‌లు ఎక్కువ పని చేస్తున్నారన్నారు. టార్గెట్ల పేరుతో బలవంతం చేయడం, వేధించడం ఆపేయాలని కోరారు. ఢిల్లీ, మద్రాస్ క్యాట్‌బెంచ్ ఇచ్చిన తీర్పు ప్రకారం జీడీఎస్‌లకు పింఛన్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడీఎస్‌లు మొగులయ్య, బస్వరాజు, సతీష్, అనిల్ కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

సమగ్ర సమాచారంతో రావాలి

- అధికారులపై ఆగ్రహం ఎంపీపీ భాగ్యలక్ష్మి
- పలు సమస్యలను సభ దృష్టికి తెచ్చిన సర్పంచ్‌లు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి



సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు

అనంతగిరి: అధికారులు సమావేశాలకు వచ్చే సమయంలో సమగ్ర సమాచారంతో రావాలని ఎంపీపీ భాగ్యలక్ష్మి అధికారులను ఆదేశించారు. వికారాబాద్ మండల సర్వసభ్య సమావేశాన్ని మండల కార్యాలయంలోని రవీంద్ర మంటపంలో ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పలు అంశాలపై అధికారులను నిలదీశారు. వ్యవసాయ అధికారులు మూడేళ్లుగా ఇన్సూరెన్సు ప్రీమియం డబ్బు కట్టించుకుంటున్నారు కాని పంట నష్టం జరిగినప్పుడు ఇవ్వడంలేదని శివారెడ్డిపేట పీఏసీఎస్ చైర్మన్ కిషన్‌నాయక్ వ్యవసాయాధికారులను ప్రశ్నించారు. ఇప్పటి వరకు మండలంలోని ఎన్ని గ్రామాలకు ఇన్సూరెన్స్ డబ్బు వచ్చిందో చెప్పాలన్నారు. వ్యవసాయ నష్టాలపై పూర్తి వివరాలను సకాలంలో, సక్రమంగా ఉన్నత స్థాయి అధికారులకు పంపించాలన్నారు. ఎస్టీలు, ఎస్సీలు ఎక్కువగా ఉన్నారని విద్యుత్ శాఖ అధికారులు థర్డ్ వైర్ ఏర్పాటు చేస్తాం, బిల్లులు కట్టండని అందరివద్ద బిల్లులు వసూలు చేస్తున్నారు కాని ఇప్పటివరకు థర్డ్ వైర్ వేయలేదని కోటాలగుడెం సర్పంచ్ రాఘవన్ నాయక్ విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. శనివారం మీ గ్రామంలో విద్యుత్ అధికారులు పర్యటించి అన్ని సమస్యలు తెలుసుకుంటారని ఎంపీపీ అన్నారు. ఎర్రవల్లిలో తారు, కంకర రోడ్డును బీటీగా మార్చడానికి పనులు చేస్తుంటే అటవీ శాఖ అధికారులు అడ్డుకంటున్నారని సర్పంచ్ జాఫర్ తెలిపారు. గొట్టిముక్కులలో ఇంగ్లిష్ మీడియం ప్రారంభిస్తామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదని ఎంపీటీసీ సభ్యురాలు మంజుల, సర్పంచ్ అరుణ ఎంఈఓ దృష్టికి తెచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు సభ్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముత్తాహార్ షరీఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, తహసీల్దార్ చిన్నప్పలనాయుడు, ఎంపీడీఓ సత్తయ్య, పంచాయతీరాజ్ డీఈ రాజమోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకట్రాంనాయక్, ఈఓఆర్‌డీ అమృత, ఎంఈఓ బాబుసింగ్, వైస్ ఎంపీపీ అనంతయ్య, కోఆప్షన్ సభ్యుడు నసీరోద్దీన్, ఫారెస్టు సెక్షన్ అధికారి తాజోద్దీన్, వెటర్నరీ డాక్టర్ యామిని, ఏపీఓ సుధాకర్, ఏఈఓ పావని, సర్పంచ్‌లు గౌసోద్దీన్, సుభాన్‌రెడ్డి, నర్సింలు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



మున్నయ్య

14వ ఆర్థిక సంఘం నిధులు

ఈఓఆర్‌డీ, ధారూరు



ప్రశ్న: 14వ ఆర్థిక సంఘం ద్వారా మండలానికి ఎన్ని నిధులు మంజూరయ్యాయి?

జవాబు: 2017–18 సంవత్సరానికిగాను రూ.1.61,58,770లు మంజూరయ్యాయి.

ప్రశ్న: ఒక్కో పంచాయతీకి ఎన్ని నిధులు కేటాయించారు?

జవాబు: అల్లిపూర్ పంచాయతీకి రూ.4,35,099లు, అంతారానికి రూ.5,21,831లు, చింతకుంటకు రూ.4,14,946లు, ధారూరుకు రూ.16,19,476లు, స్టేషన్‌ధారూరుకు రూ.5,50,262లు, దోర్నాల్‌కు రూ.6,38,433లు, ఎబ్బనూర్‌కు రూ.4,28,261లు, గడ్డమీది గంగారంకు రూ.3,06,261లు, గట్టెపల్లికి రూ.7,26,965లు, గోదంగూడకు రూ. 3,35,411లు, గురుదోట్లకు రూ.9,33,178లు, హరిదాస్‌పల్లికి రూ.3,11,659లు, కేరెళ్లికి రూ.10,74,612లు, కొండాపూర్‌కలాన్‌కు రూ. 4,30,781లు, కుక్కిందకు రూ.7,56,475లు, మైలారానికి రూ.4,24,663లు, మోమిన్‌కలాన్‌కు రూ. 7,84,186లు, మున్నూరుసోమారానికి రూ.7,74,829లు, నాగారానికి రూ.8,94,671లు, నాగసమందర్‌కు రూ.15,23,387లు, రాళ్లచిట్టెంపల్లికి రూ.4,36,539లు, రుద్రారానికి రూ.2,99,063లు, సర్పన్‌పల్లికి రూ.3,62,043లు, తరిగోపులకు రూ.8,39,248లు, జైదుపల్లి పంచాయతీకి రూ.3,36,491లు మంజూరయ్యాయి.

ప్రశ్న: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద ఏమైనా నిధులు వచ్చాయా?

జవాబు: ఎస్టీ సబ్‌ప్లాన్ కింద గురుదోట్ల పంచాయతీకి రూ.6,46,880లు, మైలారం జీపీకి రూ.5,15,737లు, ఎస్సీ సబ్‌ప్లాన్ కింద జైదుపల్లి జీపీకి రూ.8.26లక్షలు, అల్లిపూర్ జీపీకి రూ.9.87 లక్షలు మంజూరయ్యాయి.

ప్రశ్న: రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా ఏమైన నిధులు వచ్చాయా?

జవాబు: రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా మండలానికి రూ.18,14,044లు మంజూరయ్యాయి. – ధారూరు:

1500 మందికి దంత వైద్య పరీక్షలు



బంట్వారం: డాక్టర్ అనంత్‌రెడ్డి జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ కేజీబీవీ, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 1500 మంది విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు సృజన్‌కుమార్, గిరీష విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోజుకు రెండు సార్లు క్రమం తప్పకుండా దంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. ఉచితంగా పేస్టు, బ్రష్‌లను పంపిణీ చేశారు. అనంతరం దంతాలకు సంబంధించిన వీడియోను తెరపై చూపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, నాయకులు రామిరెడ్డి, సిద్ధిరాములుస్వామి, ఎంఈఓ చంద్రప్ప, కేజీబీవీ ఎస్‌ఓ దీపిక, దంత వైద్యులు సౌజన్య, దినేష్, ఆదిత్య సందీప్, రాఘవేంద్ర, సుధీర్, విజ్ఞాన్, వేణు, ఎస్‌ఎంసీ చైర్మన్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విత్తన బంతుల తయారీపై దృష్టి పెట్టాలి



విత్తన బంతులను వేస్తున్న విద్యార్థులు, అధికారులు

బంట్వారం: హరితహారంలో భాగంగా విత్తన బంతులపై దృష్టి పెట్టాలని ఓఎస్‌డీ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు లేకపోవడంతో మొక్కలు నాటేందుకు ఆటంకం కలుగుతోందన్నారు. అయినప్పటికీ అడవుల్లో విత్తన బంతులు విసిరేయాలన్నారు. దాదాపు 20 రకాలు విత్తనాలను పాఠశాలల్లో విద్యార్థులకు ఇచ్చి విత్తన బంతులు తయారు చేయించామన్నారు. అనంతరం అధికారుల బృందం కొల్లం అడవికి వెళ్లి విత్తన బంతులను విసిరేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుజాత, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ జరణప్ప, ఈఓపీఆర్‌డీ లక్ష్మీనారాయణ, ఆయా శాఖల అధికారులు, వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.